


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

అన్యాయాన్ని, అక్రమాన్ని ఎదుర్కోవడానికి ఏ మాత్రం వెనుకాడని తెగువ, సాహసంలో ఆంధ్రుల ప్రతినిధి టంగుటూరి ప్రకాశం పంతులుగారు. ప్రకాశం గారి వర్ధంతి సందర్భంగా ఆంధ్రకేసరి చరిత్రను దేశసేవను స్మరించుకుందాం. ఆ మహానుభావుని స్మృతికి నివాళులు అర్పిద్దాం.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# ఉత్తరాంధ్రలో ఉప్పెన .. 'సీమ' లో సునామీ



చంద్రబాబు, లోకేష్ పర్యటనలలో జనప్రభంజనం

టిడిపి పట్ల పెరుగుతున్న సానుకూల దృక్పథం

ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న చంద్రబాబు

యువతలో పోరాట స్ఫూర్తి రగులుస్తున్న లోకేష్

రాష్ట్ర మనుగడ, భావితరాల భవిష్యత్ టిడిపితోనే అన్న భావన



రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ మంచి జోష్ లో వుంది. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటనలలో జనకెరటం ఉప్పెనలా ఉవ్వెత్తున ఎగిసిపడుతోంది. మరోవైపు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపున్న యువగళం పాదయాత్ర జనసునామీని తలపిస్తోంది. గతంలో మునుపెన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీ పట్ల అన్ని వర్గాల ప్రజలలో సానుకూల దృక్పథం గోచరిస్తున్నది. గత నాలుగేళ్లుగా నరకయాతన అనుభవిస్తున్న ప్రజానీకం తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారపీఠం అధిష్టించే శుభగడియల కోసం తెలుగుప్రజానీకం వేయికళ్లతో ఎదురుచూస్తోంది. ఆవిర్భావ సమయం నుంచి టిడిపిని వ్యతిరేకించిన వర్గాలు, నాయకులు సైతం ఇప్పుడు తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర మనుగడ, భావి తరాల భవిష్యత్ ఆధారపడి వుందన్న నిర్ణయానికి వచ్చేసిన వాతావరణం కనిపిస్తోంది. ఆ క్రమంలోనే ఎంతోమంది నాయకులు వివిధ పార్టీల నుంచి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. క్షేత్రస్థాయిలో టీడిపి పట్ల పెరుగుతున్న సానుకూలత కు ఇది ఒక సంకేతంగా భావించవచ్చు. గతంలో ఏ ప్రభుత్వానికీ ఎదురుకానంత ప్రజావ్యతిరేకతను ప్రస్తుత అధికార పార్టీ చవిచూస్తోంది. ఒకవైపు అన్నివర్గాల ప్రజలలో చంద్రబాబు, లోకేష్ ల పై పెరుగుతున్న భరోసా, పార్టీ పట్ల అధికమవుతున్న సానుకూలత, మరోవైపు తారాస్థాయిలో ప్రభుత్వ వ్యతిరేకత లు ఏకకాలంలో చోటుచేసుకోవడంతో రానున్న ఎన్నికలలో IIలో

# 2024 లో జరిగేది నిశ్శబ్ద యుద్ధం

## నారా లోకేష్ వెల్లడి



దేశంలోనే ధనిక సిఎం ని పేదలు ఓడించటమే నిశ్శబ్ద యుద్ధం

పేదరికం లేని రాష్ట్రమే టిడిపి అజెండా

వేధించిన వైసీపీ నాయకులు బంగ్లాదేశ్ లో వున్నా పట్టుకొచ్చి లోపలేస్తాం

లక్ష రూపాయల చెప్పులు వేసుకునేవాడు పేదవాడా?

అనారోగ్యశ్రీ గా మారిన ఆరోగ్యశ్రీ

బనగానపల్లి బహిరంగసభలో ధ్వజమెత్తిన లోకేష్

జగన్ 2024 లో క్లాస్ వార్ జరుగుతుంది అంటున్నాడు. జరగబోయేది సైలెంట్ వార్ నిశ్శబ్ద యుద్ధం. పేదలు దేశంలోనే ధనిక సీఎం జగన్ ని ఓడించడమే నిశ్శబ్ద యుద్ధం. పేదరికం లేని రాష్ట్రం టిడిపి ఎజెండా అని తెలుగుదేశం పార్టీ జాతీయ IVలో

# మహానాడులో 15 తీర్మానాలు:

## యనమల రామకృష్ణుడు



పార్టీ కార్యకలాపాలకు సంబంధించి, రాష్ట్రాభివృద్ధి ప్రజలసంక్షేమానికి సంబంధించి మహానాడులో 15 తీర్మానాలు ప్రవేశపెట్టబోతున్నట్టు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి యనమల రామకృష్ణ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో శని వారం మీడియాతో మాట్లాడుతూ ఆయన ప్రధానంగా ప్రజలసమస్యలు, IIIలో

## రూ.2 వేల నోటు ఉపసంహరణతో నల్లధనం నియంత్రణ: కాల్వ శ్రీనివాసులు

VIIలో




# ఎన్టీఆర్ కు భారతరత్న ఇచ్చే వరకు పోరాటం

## చంద్రబాబు వెల్లడి





తెలుగుజాతి స్ఫూర్తి ఎన్టీఆర్

తెలుగుజాతి వున్నంత వరకు ఎన్టీఆర్ చిరస్మరణీయులే

ఈనెల 28 న ప్రతి ఇంటిలో ఎన్టీఆర్ ఫోటోతో నివాళులు అర్పించాలని పిలుపు

వచ్చే ఏడాది జయంతి నాటికి వంద అడుగుల విగ్రహం ఏర్పాటు

అంగరంగ వైభవంగా శకపురుషుని శతజయంతి వేడుకలు

నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇచ్చేవరకు పోరాడుతామని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు, తెలుగుజాతి కి స్ఫూర్తి అని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి హైదరాబాద్ లో భారీ ఎత్తున జరిగిన వేడుకలలో చంద్రబాబు ప్రసంగించారు. తెలుగుజాతి వున్నంతవరకూ ఎన్టీఆర్ చిరస్మరణీయంగా వుంటారని చెప్పారు. ఎన్టీఆర్ VIలో

# బనగానపల్లెలో దుమ్ములేపిన యువగళం పాదయాత్ర

- యువనేతను చూసేందుకు రోడ్ల వెంట బారులు తీరిన జనం
- లోకేష్ పాదయాత్రలో అడుగడుగునా వెల్లువెత్తిన సమస్యలు



యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర బనగానపల్లె నియోజకవర్గం లో దుమ్మురేపుతోంది. 105వరోజు పాదయాత్ర బనగానపల్లె నియోజకవర్గం కైప శివారు విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. పాదయాత్ర పొడవునా యువనేతను చూసేందుకు జనం బారులు తీరారు. అడుగడుగునా ప్రజలు యువనేతకు నీరాజనాలు పలుకుతూ సమస్యలు చెప్పుకున్నారు. మహిళలు హారతులతో నీరాజనాలు





పట్టగా, యువతీయువకులు ఆనందంతో కేరింతలు కొడుతూ, బాణాసంచా కాలుస్తూ హెూరెత్తించారు. బనగానపల్లిలో యువనేత బహిరంగసభకు జనం పోటెత్తారు. సభానంతరం బనగానపల్లి వీధులగుండా కొత్తపేట మీదుగా ఆముదాల మెట్ట విడిది కేంద్రానికి చేరుకొంది. ముస్లింలు, బంజారాలు, బుడగజంగాలు, రైతులు యువనేతను కలిసి సమస్యలు విన్నవించుకున్నారు. మరో ఏడాది ఓపికపట్టాలని,



రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని హామీ ఇస్తూ ముందుకు సాగారు. 105వ రోజు యువనేత 16.5 కి.మీ. పాదయాత్ర సాగించారు. ఇప్పటివరకు 1346.6 కి.మీ. మేర యువగళం పాదయాత్ర పూర్తయింది. ఆదివారం బనగానపల్లి నియోజకవర్గం నుంచి యువగళం పాదయాత్ర ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది.

**పెనాల్టీలతో అడుగడుగునా వేధిస్తున్నారు**
**-పాపసాని కమలాకర్ రెడ్డి, నారపరాళ్ల వ్యాపారి, ఎనకండ్ల**



నేను 12 ఏళ్ల నుండి నారపరాళ్ల వ్యాపారం చేస్తున్నా. క్వారీ యజమానుల దగ్గర కొని భవన నిర్మాణానికి సప్లై చేస్తున్నా. గతంలో నెలకు రూ.5 లక్షల వ్యాపారం చేసేవాన్ని. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక కేవలం రూ.80 వేలకు మాత్రమే చేయగలగుతున్నా. టీడీపీ హయాంలో రూ.100 ఉండే రాయల్టీని ఈ ప్రభుత్వం వచ్చాక రూ.600లకు పెంచింది. మైనింగ్ జీపీఎస్ రాయల్టీ 2019కి ముందు ఏమీ ఉండేది కాదు..కానీ ఇప్పుడు రూ.7 వేలు వసూలు చేస్తున్నారు. వైసీపీలో చేరని వారిపై ఫెనాల్టీలతో వేధిస్తున్నారు. ఫోన్లు చేసి మరీ పలానా వాహనంపై ఫెనాల్టీలు వేయాలని అధికార పార్టీకి చెందిన వారు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఎస్సీ వర్గానికి చెందిన ముక్కమల్ల రవికుమార్ కు చెందిన ట్రాక్టర్ కు రూ.70 వేలు ఫెనాల్టీ వేశారు. 6 సార్లు ఫినాల్టీలు వేశారు. దీంతో ఆ డబ్బులు కట్టలేక టెన్షన్ తో 30 ఏళ్ల వయసులోనే గుండెపోటుతో చనిపోయారు.

**వ్యాపారులు గడ్డుకాలం ఎదుర్కొంటున్నారు**
**-మూతుకూరి బాలు, ఎలక్ట్రికల్ వ్యాపారి.**

బనగానపల్లెలో నేను 20 ఏళ్ల నుండి ఎలక్ట్రికల్ వ్యాపారం చేస్తున్నా. ఎక్కువగా ఎల్ఈడీ విద్యుత్ దీపాలు విక్రయిస్తుంటాను. గతంలో రూ.4 లక్షల వరకు నెలకు టర్నోవర్ ఉండేది..కానీ ఇప్పుడు రూ.2 లక్షలకు తగ్గింది. గతంలో పంచాయతీ, పట్టణాల్లో విద్యుత్ దీపాలకు ఎక్కువగా ఎల్ఈడీలను వినియోగించే వారు..దీంతో మా సేల్స్ పెరిగాయి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కేవలం ఇళ్లకు అవసరమైన వాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. మధ్య తరగతి వాళ్లు అయితే కొనలేని పరిస్థితి ఉంది. ఎలక్ట్రికల్ వ్యాపారుల అసోషియేషన్ ఉంది..అందులో ఉన్నవాళ్లకు రుణాలు అందిస్తే వ్యాపారాలు విస్తరించుకునే అవకాశం ఉంటుంది.

**లిరాజారెడ్డి రాజ్యాంగంలో వైకాపా నేతలైతే చాలు...లి**
**లిఅడ్డగోలు కట్టడాలకు నో రూల్స్... నో అబ్జక్షన్!లి**

బనగానపల్లెలో ఓ అక్రమ నిర్మాణం వద్ద సెల్ఫీ దిగిన లోకేష్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. రాజారెడ్డి రాజ్యాంగంలో వైసిపి నేతల చేసే అక్రమ నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు అవసరం లేదు. ఇది బనగానపల్లె ఆస్థానం రోడ్డులో ఓ వైసిపినేత నిర్మిస్తున్న అక్రమ కట్టడం. మార్కెట్ లో రూ.3కోట్ల విలువచేసే ఈ స్థలాన్ని అసలు యజమానిని బెదిరించి 50లక్షలకే కొట్టేశారు. అనుమతుల్లేకుండా జి+3 భవనం నిర్మిస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మనదే దోచేయ్ అన్న దందంగా సాగుతోంది జగన్ రెడ్డిగారి పాలన అంటూ చురకలంటించారు.









# ఉత్తరాంధ్రలో ఉప్పెన .. 'సీమ' లో సునామీ

(మొదటి పేజి తరువాయి)

తెలుగుదేశం పార్టీ అప్రతిహత విజయం లాంఛనమే అన్న వాతావరణం నెలకొని వుంది. అయితే రాజకీయాలలో అపర చాణక్యునిగా పేరొందిన చంద్రబాబు ప్రత్యర్థులకు ఊపిరి సలపనీయని రీతిలో వ్యూహాలు రచిస్తూ ముందుకు సాగుతున్నారు. ఒకవైపు చంద్రబాబు చాణక్యం, మరోవైపు లోకేష్ పోరాట పటిమ టిడిపి శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపుతున్నాయి. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ చంద్రబాబు జరుపుతున్న పర్యటనల్లో ప్రజలు చైతన్యవంతులు అవుతున్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు నిత్యజీవనంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం మోసగిస్తున్న వైనం గురించి చంద్రబాబు వివరిస్తున్న తీరు సామాన్య ప్రజానీకాన్ని ఉత్తేజితులను చేస్తోంది. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు తిలోదకాలు ఇస్తూ ప్రజలపై పన్నుల బాదుడు విధిస్తున్నది. ఆదాయం తగ్గటం, నిరుద్యోగ పెరగటం, నెలవారీ ఖర్చులు పెరుగుతుండటం తో మధ్యతరగతి ప్రజలు పేద లుగా మారిపోతున్నారు. ప్రజలు, ప్రభుత్వం, ప్రయివేటు, పార్టనర్ షిప్ (పి) ఫార్ములా తో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనా చేసేందుకు



చంద్రబాబు కృతనిశ్చయంతో వున్నారు. అదేసమయంలో నారా లోకేష్ ప్రస్తుతం రాయలసీమ ప్రాంతంలో గత నూరు రోజుల పైనుంచి యువగళం పేరుతో పాదయాత్ర నిర్వహిస్తున్నారు. దేశ రాజకీయ చరిత్రలోనే లోకేష్ జరుపుతున్న పాదయాత్ర వినూత్నమైనదిగా గుర్తింపు పొందింది. లోకేష్ పాదయాత్రతో తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలతో మమేకం అవుతోంది. క్షేత్రస్థాయిలో ప్రజాసమస్యలు తెలుసుకుంటూ, ఎక్కడికక్కడే స్పష్టమైన హామీ లు ఇస్తూ ముందుకు సాగుతున్న యువగళం పాదయాత్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. దీంతో ఆ పాదయాత్రను నిలువరించేందుకు అధికార పార్టీ అదిలో విశ్వప్రయత్నం చేసింది. రోజారోజుకూ సునామీని తలపిస్తూ ముందుకు సాగుతున్న యువగళం పాదయాత్ర ముందు అధికార పార్టీ ప్రయత్నాలన్నీ నిష్ప్రయోజనం అయ్యాయి.. యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ టిడిపి హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ముందు నిలబడి సెల్ఫీ ఛాలెంజ్ లు విసరటం కలకలం రేకెత్తిస్తోంది. దీనికితోడు ప్రతిరోజూ తనని చూడటానికి వస్తున్న ప్రజానీకం తో సెల్ఫీ లు దిగుతుండటం తో అన్ని వర్గాల ప్రజలతో లోకేష్ ఆత్మీయ అనుబంధం ఏర్పరచుకుంటున్నారు. కేవలం వందరోజుల లోనే దాదాపు లక్షన్నర మంది సెల్ఫీలు దిగారంటే లోకేష్ పట్ల ప్రజల్లో ఆదరాభిమానాలు ఏ స్థాయిలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. అదేవిధంగా లోకేష్ వెళ్లిన ప్రతి చోటా అధికార పార్టీ నాయకుల అవినీతి బాగోతాన్ని బట్టబయలు చేస్తున్నారు. ఆయా నాయకుల అవినీతిని ఆధారాలతో సహా బహిర్గతం చేస్తూ బహిరంగ చర్చకు సవాళ్లు విసురుతుండటం టిడిపి శ్రేణుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తోంది.




అనకాపల్లిలో బెల్లంతో తయారు చేసిన గజమాలతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ని సత్కరించిన నేతలు

## బుడగ జంగాలకు సబ్సిడీ రుణాలు అందజేస్తాం

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే బుడగజంగాలకు సబ్సిడీ రుణాలు అందజేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం బనగానపల్లి ఓకమిట్ట జంక్షన్ లో బుడగజంగాల ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా పిల్లలకు చదువుల విషయంలో సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మా పరిస్థితి ఘోరంగా ఉంది. సర్టిఫికెట్లు లేవని మా పిల్లల్ని స్కూళ్లలో చేర్చుకోకపోవడంతో భిక్షాటన చేస్తున్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మాకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇస్తున్నారు. ఏపీలోనూ మాకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇప్పించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాక్షసానందం పొందడం జగన్ నైజం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బేడ, బుడగజంగాల కులధృవీకరణ పత్రాల సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తాం. బేడ, బడగ జంగాల పేదవిద్యార్థులకు బెస్ట్ అవైలబులబుల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్య అందిస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## వైసీపీకి లోకేష్ పాదయాత్రే గుణపాఠం

### బనగానపల్లి టీడిపి ఇంచార్జీ బీసీ జనార్ధనరెడ్డి

అవాకులు, చవాకులు పేలుతున్న వైసీపీ కుక్కలకు లోకేష్ పాదయాత్రే ఓ గుణపాఠం అని బనగానపల్లి నియోజకవర్గ టీడిపి ఇంచార్జ్ బీసీ జనార్ధన రెడ్డి వెల్లడించారు. యువగళం పాపాదయాత్ర సందర్భంగా శనివారం బనగానపల్లి లో జరిగిన బహిరంగ సభలో జనార్ధన రెడ్డి ప్రసంగించారు. యువనేత లోకేష్ జన నీరాజనాల మధ్య 1,300 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తిచేశారన్నారు. లోకేష్ పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు గ్రామాల్లో 25వేల కి.మీ.ల సిసి రోడ్లు వేశారని చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 30లక్షల ఎల్ ఇడి లైట్లు వేసి సుందరంగా తీర్చిదిద్దారు. వైసీపీ నాయకులు నాలుగేళ్లలో ఒక్క కిలోమీటరు సిసి రోడ్డు వేశారా, రోడ్లపైన తట్టమట్టి పోశారా? అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో బనగానపల్లి నియోజకవర్గంలో 300కిలోమీటర్ల రోడ్లు వేయించినట్టు తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన గ్రామ, వార్డు సచివాలయాలు అలంకారప్రాయంగా మారాయని విమర్శించారు. సంక్షేమ పథకాలను బూచిగా చూపుతూ అభివృద్ధిని అటకెక్కించారన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తానని చెప్పిన జగన్ మాటతప్పి మడమతిప్పారని ధ్వజమెత్తారు. బెల్టు షాపులు, జె.బ్రాండ్ల మద్యంతో వైసీపీ నాయకులు పేదవాళ్లను దోచుకుంటున్నారని ఆరోపించారు. కల్తీ మద్యంతో మహిళల మాంగల్యాలు తెంచుతున్నారన్నారు. కాటసాని రామిరెడ్డికి సవాల్ విసురుతున్నా, నేను ఏం చేశానో చెబుతా, నువ్వు ఏం చేశావో చెప్పే దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి అని సవాల్ విసిరారు. టీడీపీ హయాంలో సంక్షేమం అందిస్తే, వైసీపీ పాలనలో విధ్వంసం చేస్తున్నారనిధ్వజమెత్తారు. నాలుగేళ్లలో ప్రజలకు పైసా అభివృద్ధి చేయని కాటసాని బనగానపల్లిలో ఎలా తిరుగుతాడో మేం చూస్తామని వెల్లడించారు. రింగురోడ్డుపై దద్దమ్మ కాటసాని రామిరెడ్డి సవాల్ విసిరాడు. రింగు రోడ్డు కమీషన్ల రింగులో కొట్టుకుపోయిందా? అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో ఈ గ్రామానికి రింగురోడ్డు మంజూరు చేయించి, మేం భూమిపూజ చేశామని చెప్పారు. కాటసాని వచ్చాక రింగ్ రోడ్డుకు బైపాస్ అని పేరుమార్చారు తప్ప, పనులు మాత్రం ముందుకు సాగలేదన్నారు. మేం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే రింగురోడ్డు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. బనగానపల్లె మైనారిటీలకు షాదీఖానా కోసం నా సొంత నిధులు రూ.30లక్షలు పెట్టి 60శాతం పనులు చేపిస్తే, కాటసాని పనులు నిలిపివేయించాడని ఆరోపించారు. పదిరోజుల్లో షాదీఖానా పనులు ప్రారంభించి, నాలుగునెలల్లో పూర్తిచేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. నువ్వు అడ్డుతగలకుండా ఉంటే అదే పదివేలు, మొత్తం షాదీఖానాను నా సొంతడబ్బుతో పూర్తిచేస్తామని వెల్లడిందారు. రూ.75లక్షలతో వెంకటేశ్వరస్వామి గుడి పునర్నిర్మాణానికి అనుమతులు తెస్తే, దాన్ని గాలికొదిలేశారని విమర్శించారు. ప్రతి విషయంలో ఉత్తుత్తి సవాళ్లు విసిరి పారిపోవడం కాటసానిగా అలవాటుగా మారిందన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చాక పెండింగ్ పనులన్నీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.



# గిరిజన తండాలను పంచాయతీలుగా మారుస్తాం

## నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన తాండాలను పంచాయితీలుగా ఏర్పాటుచేసి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శనివారం బనగానపల్లి పొట్టి శ్రీరాములు సెంటర్ లో ఆలిండియా బంజార సేవాసంఘ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇతర కులాలను ఎస్టీ జాబితాలోకి చేర్చి మాకు అన్యాయం చేయొద్దు. గిరిజనులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి. బెస్ట్ అవెయిలబుల్ స్కూల్ పథకాన్ని వైసీపీ రద్దు చేసింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక పునఃప్రారంభించాలి. 500 జనాభా కలిగిన తాండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి. అభివృద్ధి చేయాలి.గిరి కళ్యాణ పుత్రిక పథకాన్ని నిబంధనలు లేకుండా అమలు చేయాలి. టీటీడీ పాలక మండలిలో గిరిజనులకు అవకాశం ఇవ్వాలి. బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలి. జనాభా దామాషా ప్రకారం గిరిజనుల రిజర్వేషన్ ను 6 నుండి 12శాతానికి పెంచాలి. శ్రీశైలం దేవస్థానంలో గిరిజన సత్రం ఏర్పాటు చేయాలి. ప్రతి జిల్లాలో గిరిజన భవన్ ఏర్పాటు చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో గిరిజన తాండాలను వైసిపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. వైద్యసదుపాయాలు అందక వేలాది గిరిజనబిడ్డలు పొత్తిళ్లలోనే ప్రాణాలు కోల్పోతున్నారు. గిరిజనల కోసం ఖర్చుచేయాల్సిన రూ.5,355 కోట్ల సబ్ ప్లాన్ నిధులను వైసిపి ప్రభుత్వం దారిమళ్లించింది. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం జరిపించేలా చర్యలు తీసుకుంటాం. గిరిజన కార్పొరేషన్ కు నిధులు కేటాయించి, స్వయం ఉపాధికి చేయూతనిస్తాం. గిరిజనుల విద్యాభివృద్ధికి ఉపకరించే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, విదేశీవిద్య పథకాలను పునరుద్ధరిస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# మైనారిటీ ఆస్తులకు రక్షణ కల్పిస్తాం

## నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే మైనారిటీల ఆస్తులకు రక్షణ కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బనగానపల్లె ఆస్థానం సెంటర్ లో ముస్లిం సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. గత నాలుగేళ్లలో మాకు ఒక్క లోన్ కూడా రాలేదు. మా మండలంలో మైనారిటీలకు ఒక్క ఇల్లు కూడా కట్టలేదు. టీడీపీ హయాంలో మొదలుపెట్టిన షాదీఖానా పనులు 50శాతం పూర్తయ్యాయి. వైసీపీ ఎమ్మెల్యే జోక్య, చేసుకుని పనులు నిలిపివేశాడు. గత ప్రభుత్వంలో మైనారిటీ యువతులకు పెళ్లికానుక కింద రూ.50వేలు వచ్చేది. ఈ ప్రభుత్వం వచ్చాక నిలిపివేశారు. మా నియోజకవర్గంలో 50శాతం మైనారిటీలున్నారు. ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేయాలి. రంజాన్ తోఫా ను వైసీపీ ప్రభుత్వం నిలిపేసింది. గత ప్రభుత్వంలో హజ్ యాత్రకు కార్పొరేషన్ ద్వారా పంపేవారు. వైసీపీ ప్రభుత్వం హజ్ యాత్రలను నిలిపేశారు. మైనారిటీ విద్యార్థులకు విదేశీవిద్యను అందించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడమేగాక తమకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించిన వారిపై దాడులు, హత్యలకు తెగబడుతున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 50మంది మైనారిటీలపై దాడులు, హత్యలు జరిగాయి. జగన్ పాలనలో మైనారిటీల ఆస్తులకు కూడా రక్షణ లేకుండా పోయింది. వక్ఫ్ ఆస్తులను వైసీపీ నేతలు దోచుకుంటున్నారు. మైనారిటీల స్వావలంబనకు ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తాం. పూర్తి ప్రభుత్వ ఖర్చులతో హజ్ యాత్రకు పంపిస్తాం.అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన పేద ముస్లింలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.



# రైతు సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో అమలుచేసిన రైతు సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శనివారం బనగానిపల్లె నియోజకవర్గం కొత్తపేట గ్రామరైతులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో శనగపంట ఎక్కువగా పండిస్తాం. మా పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదు. గత ప్రభుత్వంలో అందించిన పెన్షన్లను ఈ ప్రభుత్వం రద్దు చేసింది. టీడీపీ పాలనలో నీరు. చెట్టు పథకం కింద పొలాల్లో రస్తా చేశారు. వైసీపీ పాలనలో పట్టించుకునేవారు లేరు. వైసీపీ పాలనలో నాణ్యమైన కరెంటు అందడం లేదు. టీడీపీ హయాంలో సబ్సిడీపై రైతులకు ట్రాక్టర్లు, పైపులు, స్ప్రేయర్లు, స్ప్రింక్లర్లు, డ్రిప్ అందించేవారు. నేడు రావడం లేదు. వైసీపీ పాలనలో వివిధ సమస్యలపై ఎమ్మార్వో కార్యాలయానికి వెళితే పట్టించుకునేవారు లేరు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రైతులేని రాజ్యంగా ఏపీని మార్చేస్తున్నాడు. జగన్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా దేశంలోనే ఏపీ రైతులు ఆత్మహత్యల్లో 3వస్థానంలో నిలిచారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల సగటు అప్పు రూ.70వేలు ఉంటే, ఇప్పుడు 2.5లక్షలకు చేర్చి, జాతీయస్థాయిలో అప్పుల్లో మొదటి స్థానానికి చేర్చాడు. వైసీపీ అధికారంలోకి వస్తే ధరల స్థిరీకరణ నిధి రూ.3,500కోట్లు ఏర్పాటు చేస్తామన్న హామీని జగన్ గాలికొదిలేశాడు.పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి, వ్యవసాయ పెట్టుబడులను తగ్గిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.



చైతన్యరథం

# 2024 లో జరిగేది నిశ్శబ్ద యుద్ధం

(మొదటి పేజి తరువాయి)



ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం బనగానపల్లి లో జరిగిన భారీ బహిరంగ సభలో నారా లోకేష్ ప్రసంగించారు. పేదలు ఎప్పటికీ పేదలుగా ఉండాలి అన్నది జగన్ కల. జగన్ కి బిల్డప్ ఎక్కువ బిజినెస్ తక్కువ. అందుకే ఆయనకి బిల్డప్ బాబాయ్ జగన్ అని పేరు పెట్టా అని లోకేష్ చెప్పారు. టిడిపి కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న ఏఒక్కరిని వదిలి పెట్టను. బనగానపల్లెను అభివృద్ధి చేసింది బిసి జనార్ధన్ రెడ్డి. మీ తరపున పోరాడింది బిసి జనార్ధన్ రెడ్డి. అలాంటి వ్యక్తిని 31 రోజులు జైల్లో పెట్టారు. అక్రమ కేసులు పెట్టి వేధించిన వైసిపి నాయకులు బనగానపల్లెలో ఉన్నా బంగ్లాదేశ్ పారిపోయినా పట్టుకొచ్చి లోపలవేస్తాం అని లోకేష్ హెచ్చరించారు. సాగానిస్తే పాదయాత్ర, అడ్డుకుంటే దండయాత్ర. ఎవడు వస్తాడో రండి అని సవాల్ చేశారు. కర్నూలు జిల్లా ప్రజలు ఆలోచించాలి. 2014 ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే గెలిచినా విమానాశ్రయం, మెగా సోలార్ పార్క్, మెగా సీడ్ పార్క్, సిమెంట్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసింది టిడిపి. 2019 లో 14 మంది వైసిపి ఎమ్మెల్యేలను గెలిపించారు. టిడిపి చేసిన దాంట్లో 10 శాతం అభివృద్ది కూడా చెయ్యలేదు. 2024లో 14కి 14 సీట్లు గెలిపించండి కర్నూలు జిల్లాని నంబర్ 1 చేస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు. యాగంటి ఉమామహేశ్వర స్వామి, నందవరం చౌడేశ్వరి దేవి ఆలయం ఉన్న నేల బనగానపల్లె. బనగానపల్లె మామిడి దేశం మొత్తం ఫేమస్. వీరబ్రహ్మం గారు కాలజ్ఞానం రాసిన పవిత్ర నేల బనగానపల్లె. బనగానపల్లెని పట్టిపీడించిన ఫ్యాక్షన్ లేకుండా చేసి ప్రజలు ప్రశాంతగా ఉండేలా చేసింది చంద్రబాబు గారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న బనగానపల్లె భూమి పై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం.యువగళం. మనగళం. ప్రజాబలం. అని లోకేష్ చెప్పారు. మనది సైకిల్ ప్రభుత్వం. జగన్ ది సైకో ప్రభుత్వం. బాబు గారు మొనగాడు. జగన్ శనిగాడు. బాబు గారిది మంచి పాదం. జగన్ ది దరిద్ర పాదం. టిడిపి హయాంలో నీళ్లు. జగన్ హయాంలో కన్నీళ్లు అని విమర్శించారు. జిఓ.1 తెచ్చిన ఏ1కి ఏడుపే మిగిలింది. నేను అప్పుడే చెప్పా జీఓ.1 మడిచి ఎక్కడ పెట్టుకుంటావో పెట్టుకో ఏ1 అని. పీకడానికి ఏమి లేక యువగళాన్ని అడ్డుకోమని సైకో సైన్యాన్ని పంపుతున్నాడు. భయం మా బయోడేటా లో లేదు బ్రదర్. యువగళానికి అడ్డొస్తే సైకో సైన్యానికి సినిమా చూపిస్తాం అని హెచ్చరించారు. జగన్ గుంట నక్క కంటే ప్రమాదం. జగన్ ని చూస్తే తన కంటే మోసగాళ్లు ఉన్నారని గుంట నక్క సైతం ఆశ్చర్యపోవడం ఖాయం. జగన్ సిగ్గుగా పేదవాడిని అని పబ్లిసిటీ చేసుకుంటున్నాడు. లక్ష కోట్లు ఆస్తి ఉన్నవాడు పేదవాడా? లక్ష రూపాయల చెప్పులు వేసుకునే వాడు పేదవాడా? వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగేవాడు పేదవాడా? అని ప్రశ్నించారు. బెంగుళూరులో ప్యాలస్, హైదరాబాద్ లో ప్యాలస్, తాడేపల్లి లో ప్యాలస్, ఇడుపులపాయలో ప్యాలస్, ఇప్పుడు వైజాగ్ లో మరో ప్యాలస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలస్ లు ఉన్నవాడు పేదవాడా?సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత టివి, ఛానల్ ఉన్నవాడు పేదవాడా? జగన్ కి నేనో బంపర్ అఫర్ ఇస్తున్నా ఉన్న లక్ష కోట్ల ఆస్తి లో 90 వేల కోట్లు ప్రజలకు పంచు లేదా ప్రభుత్వానికి ఇవ్వు. నువ్వు పేదవాడివని నేనే ఒప్పుకుంటా అని లోకేష్ వెల్లడించారు. వెయ్యి దాటిన ఏ రోగానికైనా ఆరోగ్యశ్రీలో చికిత్స అన్నాడు. ఇప్పుడు ఆరోగ్యశ్రీ నే అనారోగ్యశ్రీ గా మార్చేసాడు. రూ.1200 కోట్ల బకాయిలు పెట్టాడు. బిల్లులు పూర్తిగా చెల్లించే వరకూ చికిత్స చెయ్యం అని ప్రైవేట్ ఆసుపత్రులు అంటున్నాయి. ఆరోగ్య శ్రీ ఎత్తిపోయింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు, మందులు లేవు. బిల్డప్ బాబాయ్ జగన్ మాత్రం ప్రతి ఇంటికి డాక్టర్ ని పంపుతా అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు అని లోకేష్ విమర్శించారు. సెంటు స్థలాలు, ఉచితంగా ఇళ్లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చాడు బిల్డప్ బాబాయ్ జగన్. ఇప్పుడు అప్పు చేసి మీరే కట్టుకోండి లేకపోతే స్థలం వెనక్కి ఇవ్వండి అంటున్నాడు. సెంటు స్థలాల కోసం బీసీ.ఎస్సి, ఎస్టీ రైతుల పోలాలు తీసుకున్నారు. వారికి పరిహారం కూడా ఇవ్వలేదు. రూ.800 కోట్లు బకాయిలు పెట్టాడు. పరిహారం ఇవ్వకుండా బీసీ.ఎస్సి, ఎస్టీ, రైతులను అధికారుల చుట్టూ తిప్పుతున్నాడు బిల్డప్ బాబాయ్ జగన్. ప్రజా ధనాన్ని లూటీ చేయడం లో బిల్డప్ బాబాయ్ జగన్ రూటే సెపరేటు అని ఎద్దేవా చేశారు. వివిధ దేవాలయాలకు చెందిన సొమ్ము రూ.7 కోట్లతో యాగాలు నిర్వహించారు. యాగాలు చేసినప్పుడు సీఎం స్థానంలో ఉన్నవాడు ఏమని కోరుకోవాలి? రాష్ట్రం అభివృద్ధి చెందాలి, ప్రజలు బాగుండాలి అని కోరుకోవాలి. కానీ బిల్డప్ బాబాయ్ జగన్ ఏమి కోరుకున్నాడో తెలుసా? శత్రువులు పోవాలి, కోర్టుల్లో గెలవాలి అని కోరుకున్నాడు.బిల్డప్ బాబాయ్ జగన్ క్రూరమైన మనస్తత్వం ఎలా ఉంటుందో అర్థం చేసుకోండి. జీవితం అంతా పాపాలు చేసి ఇప్పుడు యాగాలు చేస్తే దేవుడు ఊరుకుంటాడా? బిల్డప్ బాబాయ్ జగన్ పాపాలు పండాయి. అందుకే సీబీఐ వెంటాడు తుంది అని పేర్కొన్నారు. బాబాయ్ ని లేపేసినప్పుడు ఉన్న ధైర్యం ఇప్పుడు ఎందుకు లేదు? సీబిఐ అనగానే జగన్ ఢిల్లీ ఫ్లైట్ ఎక్కుతాడు. అవినాష్ పారిపోతాడు. అప్పుడు బాబాయ్ కి గుండెపోటు అన్నారు. ఇప్పుడు తల్లికి గుండెపోటు అంటున్నారు. అవినాష్ తల్లి ని ఎం చేస్తాడా అని భయం వేస్తుంది. ఆ తల్లి జాగ్రత్తగా ఉండాలి అని దేవుడ్ని ప్రార్థిస్తున్నాను. ఏ తప్పూ చెయ్యకపోతే విచారణ కు వెళ్లకుండా ఎందుకు పారిపోతున్నారు. ఇప్పుడు చెప్పండి అమ్మా హూ కిల్డ్ బాబాయ్? అబ్బాయ్ కిల్డ్ బాబాయ్. వివేకా గారి హత్య కేసులో అవినాష్, జగన్ దంపతులు జైలుకి పోయే ముహూర్తం దగ్గరకు వచ్చింది అని లోకేష్ వెల్లడించారు. బిల్డప్ బాబాయ్ జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా అని లోకేష్ పేర్కొన్నారు. బిల్డప్ బాబాయ్ జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు. ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు. ఇంటి పన్ను బాదుడే బాదుడు. చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు. నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాను మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. బిల్డప్ బాబాయ్ జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి అని డిమాండ్ చేశారు. బిల్డప్ బాబాయ్ జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ క్విడ్ ప్రో కో జగన్. బిల్డప్ బాబాయ్ జగన్ యువత ఎప్పటికీ పేదరికంలో ఉండాలని కోరుకుంటున్నాడు అని చెప్పారు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు, డీఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వాలకీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. బిల్డప్ బాబాయ్ జగన్ మహిళల పసుపు, కుంకుమ చెరిపేస్తున్నాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఎం అయ్యింది? సొంత జే బ్రాండ్లు అమ్ముకొని వేల కోట్లు సంపాదిస్తున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2200 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు అని చెప్పారు. అధికారంలోకి వచ్చాక పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు. బిల్డప్ బాబాయ్ జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. బిల్డప్ బాబాయ్ జగన్ పరిపాలనలో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి అని విమర్శించారు. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమలో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్ల రావు. మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు అని లోకేష్ హెచ్చరించారు. బిల్డప్ బాబాయ్ జగన్ ఉద్యోగస్తులను కూడా వేధించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇది అని ధ్వజమెత్తారు. మైనారిటీలను మోసం చేసాడు బిల్డప్ బాబాయ్ జగన్ అని లోకేష్ విమర్శించారు. దుల్హన్, రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడు. మసీదు, ఈద్గా, ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు.ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటి వరకూ దోషులకు శిక్షపడలేదు. నంద్యాలలో ఆర్టీఓ వేధింపులు తట్టుకోలేక కరిముల్లా ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు.ముగ్గురు పిల్లలతో కరిముల్లా భార్య పడుతున్న బాధలు జగన్ కి కనపడవు. ఇప్పటి వరకూ దోషులకు శిక్ష పడలేదు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలులో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లి బేగంబీ కి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది. ఇప్పటికీ ఆ తల్లికి న్యాయం జరగలేదు. ఈ కుటుంబాలకు న్యాయం చెయ్యాలి అని పోరాటం చేసింది టీడీపీ అని చెప్పారు.టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఆనాడు బీజేపీ తో పొత్తు ఉన్నా మైనార్టీల పై ఒక్క దాడి జరగలేదు, ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆపలేదు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో అమలు చేసిని అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మైనార్టీల సంక్షేమం కోసం ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# 2024 లో జరిగేది నిశ్శబ్ద యుద్ధం

(IV వ పేజి తరువాయి)



బిల్డప్ బాబాయ్ జగన్ దళిత ద్రోహి అని లోకేష్ ధ్వజమెత్తారు. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు, మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు. జగన్ లిక్కర్ స్కామ్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ కి చంపేసారు. పెద్దిరెడ్డి అవినీతి పై పోరాడినందుకు జడ్జ్ రామకృష్ణ ని హింసించారు. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికీ శిక్ష పడిందా? సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి సన్మానం చేసి ఊరేగించారు. వైసిపి పాలనలో దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చారు. దళితులకు ఇవ్వాల్సిన 27 సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసాడు జగన్. టిడిపి గెలిచిన వెంటనే దళితుల 27 సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభిస్తాం అని లోకేష్ వెల్లడించారు. బీసీల బ్యాక్ బోన్ విరిచాడు బిల్డప్ బాబాయ్ జగన్ అని విమర్శించారు. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. అందుకే బీసీల భద్రత కోసం ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం. బీసీలకు శాశ్వత కుల ధృవ పత్రాలు అందిస్తాం. బీసీలమని ఆరు నెలలకోసారి కుల ధృవపత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి లేకుండా చేస్తాం. మొబైల్ లో ఒక్క బటన్ నొక్కగానే ఇంటికి బిసి కుల ధృవ పత్రాలు వచ్చే ఎర్పాటు చేస్తాం. అవి శాశ్వత కుల ధృవ పత్రాలు గా ఉపయోగపడేలా చట్టం లో మార్పులు తీసుకొస్తాం. దామాషా ప్రకారం బీసీ ఉపకులాలకు నిధులు, రుణాలు ఇస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు. రెడ్డి సోదరులు కూడా ఆలోచించండి. మీరు కోట్లు ఖర్చు చేసి జగన్ ని గెలిపించుకున్నారు అని లోకేష్ పేర్కొన్నారు.మీకు ఇప్పుడు వైసిపి లో కనీస గౌరవం దక్కుతుందా. ఒక్క టిడిపి లోనే అందరికి గౌరవం దక్కుతుంది. బనగానపల్లె సింహం బిసి. జనార్ధన్ రెడ్డి. మూడు నక్కలను వేటాడుతున్నాడు. బనగానపల్లె ను బంగారం లా మార్చేస్తాడు అని మీరు కాటసాని రామిరెడ్డి గారిని గెలిపించారు. కానీ ఆయన బనగానపల్లెను బొగ్గులా మార్చేసాడు. ప్రతి దాంట్లో ఆయనకు కమిషన్ ఇవ్వాల్సిందే. అందుకే ఆయన పేరు మార్చాను కమిషన్ కాటసాని అని విమర్శించారు. టిడిపి హయాంలో జరిగిన ఉపాధి హామీ అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు క్లియర్ చెయ్యాలి అన్నా కమిషన్ కాటసాని కి 20 శాతం కప్పం కట్టాలి. బ్రహ్మం గారు కాలజ్ఞానం రాసిన ప్రాంత్రాన్ని కూడా వదలలేదు కమిషన్ కాటసాని. కాలజ్ఞానం బాగా చదివితే కమిషన్ కాటసాని ఆ ప్రాంతాన్ని కబ్జా చేస్తాడని ఖచ్చితంగా ఉండే ఉంటుంది. ఆఖరికి బ్రహ్మం గారి గుర్తును కూడా చెరిపేసాడు ఈ కమిషన్ కాటసాని. రవ్వల కొండ వద్ద తన బంధువు పేరుతో ఒక చోట అనుమతి తీసుకోని వేరే చోట అక్రమ మెటల్ కంకర మైనింగ్ చేసాడు కమిషన్ కాటసాని. బనగానపల్లెలో అక్రమ లే అవుట్ల ని ప్రోత్సహించి కమిషన్ కొట్టేస్తున్నాడు కమిషన్ కాటసాని. లే అవుట్ వెయ్యాలి అంటే ఎకరాకు 20 లక్షలు కప్పం కట్టించుకుంటున్నాడు కమిషన్ కాటసాని. సబ్ స్టేషన్ లో ఆపరేటర్ పోస్టులను కూడా అమ్ముకున్నాడు కమిషన్ కాటసాని. ఒక్కో పోస్టు 10 లక్షలకు అమ్మేసాడు. వెర్లోపల్లి గ్రామంలో మైనింగ్ యజమానుల పై అక్రమ కేసులు పెట్టించి వేధించాడు కమిషన్ కాటసాని. ఈయన ఎంత ముదురు అంటే ఆ కేసులు లేకుండా చేస్తానని ఒక్కొక్కరి దగ్గర కోటి రూపాయలు కొట్టేసాడు కమిషన్ కాటసాని. కమిషన్ కాటసాని నంద్యాల లో ఒక మహిళ ఆస్తిపై కన్నేసాడు. ఆమెను వేధించాడు దానితో ఆమె ఆత్మహత్యాయత్నం చేసింది. బనగానపల్లె అయ్యప్ప గుడి పక్కన ఉన్న 5 కోట్ల రూపాయలు విలువైన మైనార్టీల స్థలాన్ని తన అనుచరుడు, కొడుకు పేరు మీద రెవెన్యూ రికార్డ్ మార్చాడు కమిషన్ కాటసాని అని ఆరోపించారు. బెంగుళూరులోనూ సెటిల్మెంట్ల కమిషన్ కోసం ఒక వ్యక్తిపై హత్యాయత్నం చేసాడు కమిషన్ కాటసాని.నంద్యాలలో కమిషన్ కాటసాని బొలెరో బ్యాచ్ రెచ్చిపోతుంది. బంధువు పెద్ద మునిరెడ్డి ఆధ్వర్యంలో బొలెరో బ్యాచ్ ని ఏర్పాటు చేసి ఖాళీ స్థలాలు కబ్జా చేస్తున్నాడు కమిషన్ కాటసాని. బనగానపల్లె టౌన్ ని అనుకోని ఉన్న శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ బఫర్ జోన్లో ప్రభుత్వ భూమి ఉంది. కట్ట తెగితే టౌన్ మునుగుతుంది అని తెలిసి కూడా కమిషన్ కాటసాని, ఆయన అనుచరులు కలిసి పట్టాలు అమ్మేసారు. కొలిమిగుండ్ల మండలం ఇటిక్యాల, నందిపాడు, కనకాద్రిపల్లి గ్రామాల్లో ప్రభుత్వ భూములు (కొండ ప్రాంతం) వందల ఎకరాలు కమిషన్ కాటసాని, ఆయన అనుచరులు కబ్జా చేస్తున్నారు. బనగానపల్లె ను అక్రమ బియ్యం రవాణాకు అడ్డాగా మార్చేసారు కమిషన్ కాటసాని. ఇక్కడి నుండి కర్ణాటకకు అక్రమంగా రేషన్ బియ్యాన్ని పెద్ద ఎత్తున తరలిస్తున్నారు అని ఆరోపణలు గుప్పించారు. జగన్ పాదయాత్ర లో నియోజకవర్గానికి వచ్చినప్పుడు అనేక హామీలు ఇచ్చాడని లోకేష్ గుర్తుచేశారు. మైనింగ్ పై రాయల్టీ తగ్గిస్తా అన్నాడు. కొచ్చెరువు ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని హామీ ఇచ్చాడు. బనగానపల్లెను మోడల్ టౌన్ చేస్తానని హామీ ఇచ్చాడు. ముస్లింలకు షాపింగ్ కాంప్లెక్ కట్టిస్తాం అన్నాడు. బనగానపల్లె మండలం మీరాపురం గ్రామంలోని గని కార్మికులకు ఉచితంగా గనులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఎస్ఆర్బిసి ప్రధాన కాలువ నుండి పంట కాలువలు ఏర్పాటు చేస్తానని చెప్పాడు. ప్రతి గ్రామానికి సిసి రోడ్లు, తాగునీరు అందిస్తాం అని చెప్పారు. ఒక్క హామీ నిలబెట్టుకోలేదు అని లోకేష్ విమర్శించారు. బనగానపల్లెను బంగారంలా అభివృద్ధి చేసింది టిడిపి.రూ.1900 కోట్లు ఖర్చు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసాం. గ్రామాల్లో సిసి రోడ్లు, పేదలకు ఇళ్లు, తాగు, సాగు నీటి ప్రాజెక్టులు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేసింది టిడిపి. పాలిచ్చే ఆవుని వద్దనుకుని తన్నే దున్నపోతు ని తెచ్చుకున్నారు. బనగానపల్లెకు దక్కింది ఏంటి? మీ జీవితాలు ఏమైనా మారాయా? అని ప్రశ్నించారు. కొలిమిగుండ్ల ప్రాంతాన్ని టిడిపి హయాంలో సిమెంట్ పరిశ్రమల హబ్ గా మార్చాము. మూడు సిమెంట్ కంపెనీలు తీసుకొచ్చాం. ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించాం. మనం సిమెంట్ కంపెనీలు తెస్తే ఆ కంపెనీల నుండి కమిషన్లు వసూలు చేస్తున్నాడు ఈ కమిషన్ కాటసాని. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి స్థానికంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. బీసీ జనార్ధన్ రెడ్డి గారు పోరాడితే టిడిపి హయాంలో మైనింగ్ పై 7 శాతం ఉన్న రాయల్టీని 5 శాతానికి తగ్గించాం. ప్రస్తుతం బనగానపల్లె నియోజకవర్గంలో మైనింగ్ ఫ్యాక్టరీల యజమానులు పడుతున్న ఇబ్బందులు నాకు తెలుసు. రాయల్టీ మూడు రెట్లు పెంచేసారు. కరెంట్ బిల్లు నాలుగు రెట్లు పెరిగింది. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని పన్నులు తగ్గించి ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. గాలేరు-నగరి ప్రాజెక్టులో భాగంగా అవుకు ట్విన్ టన్నెల్ నిర్మాణం పూర్తి చెయ్యకుండా ఆనాటి వైఎస్సార్ గారి ప్రభుత్వం వదిలేసింది. చంద్రబాబు గారు సీఎం అయిన తరువాత ఒక టన్నెల్ పూర్తి చేసి కడపకు నీళ్లు ఇచ్చారు. అవుకు రిజర్వాయర్ లో నీళ్లు ఉండటం వలన, పెద్ద ఎత్తున భూగర్భ జలాలు పెరిగి కొలిమిగుండ్ల మండలంలో నీటి సమస్య తీరింది. జగన్ వచ్చి నాలుగేళ్లు అయినా రెండో టన్నెల్ లో మిగిలిన 250 మీటర్ల బాలన్స్ పనులు పూర్తి చెయ్యలేకపోయాడన్నారు. డిగ్రీ చదవడానికి కొలిమిగుండ్ల నుండి 50 కిలోమీటర్లు ప్రయాణం చెయ్యాల్సి వస్తుంది. దీంతో ఎంతో మంది అమ్మాయిలు ఇంటర్ తోనే చదువు ఆపేస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇక్కడ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం. అవుకు రిజర్వాయర్ నుండి కొలిమిగుండ్ల తో పాటు 20 గ్రామాలకు తాగునీరు అందించే ప్రాజెక్టు నిర్వహణకు నిధులు ఇవ్వలేని చెత్త ప్రభుత్వం జగన్ ది. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మరమ్మత్తులకు నిధులు కేటాయించి అన్ని గ్రామాలకు తాగునీరు అందిస్తాం. అవుకు జలాశయం నుంచి కోవెలకుంట్లకు తాగునీరు ఇచ్చేందుకు రూ.18 కోట్లతో పనులు ప్రారంభిస్తే ఆ పనులు మధ్యలో ఆగిపోయాయి. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ పనులు పూర్తి చేస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు. బనగానపల్లె లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. టిడిపి హయాంలో బిసి జనార్దన్ రెడ్డి గారు 13 కి.మీ రింగ్ రోడ్డు ఏర్పాటు కు రూ.52 కోట్లతో పనులు ప్రారంభించారు. ఇప్పుడు ఆపనులు నిలిపేసింది ఈ వైసిపి ప్రభుత్వం అని లోకేష్ విమర్శించారు. ఎస్ఆర్బిసి ప్రధాన కాలువ కింద పంట కాలువలు లేక సాగునీరు అందడం లేదు. రూ.35 ఖర్చు చేస్తే సాగునీరు ఇవ్వొచ్చు అని అధికారులు ప్రతిపాదనలు పంపినా జగన్ ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వలేదు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే పంట కాలువలు ఏర్పాటు చేసి సాగునీరు అందిస్తాం అని చెప్పారు. జగన్ సీఎం అయిన తరువాత రూ.312 కోట్లతో జొలదరాశి జలాశయం నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. నాలుగేళ్లు అయ్యింది అక్కడ ఒక్క ఇటుక వెయ్యలేదు అని విమర్శించారు. టిడిపి హయాంలో దద్దనాల లిఫ్ట్ రూ.23 కోట్లతో పూర్తి చేస్తే కనీసం జగన్ ప్రభుత్వం కరెంట్ బిల్లు కట్టక మూతపడింది అని ఆరోపించారు. కోవెలకుంట్ల మండలం పెద్దకొప్పెర్ల ఎత్తిపోతల పథకం అసంతృప్తిగా ఆగిపోయింది. ఇది పూర్తి చేస్తే 500 ఎకరాల వరకు సాగునీరు ఇవ్వవచ్చు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తాం. టిడిపి హయాంలో బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, కొత్త భవనాల నిర్మాణం కోసం బిసి జనార్దన్ రెడ్డి గారు రూ.22 కోట్లు మంజూరు చేయించుకున్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పనులు నిలిచిపోయాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఆసుపత్రి లో మెరుగైన వసతులు కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. బనగానపల్లె టౌన్ లో టిడిపి హయాంలో మొదలుపెట్టిన షాదీఖానా ని వైసిపి ప్రభుత్వం ఆపేసింది. బనగానపల్లె టౌన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు కోసం పనులు ప్రారంభిస్తే ఆ పనులు ఆపేసింది జగన్ ప్రభుత్వం. ఆపేసిన పనులు అన్ని పూర్తి చేస్తాం అని చెప్పారు. అకాల వర్షాలతో వరి, మొక్కజొన్న రైతులు దెబ్బతింటే కనీసం పంట నష్టాన్ని అంచనా వెయ్యలేదన్నారు. బనగానపల్లె లో కొత్త బస్టాండ్ నుంచి జీఎం టాకీస్ వరకు రోడ్లు విస్తరణకు టీడీపీ ప్రభుత్వం రూ.8 కోట్లు మంజూరు చేసింది. నాలుగేళ్లు అయినా ఆ పనులు పూర్తి కాలేదు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే పూర్తి చేస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

# ఎన్టీఆర్ కు భారతరత్న ఇచ్చే వరకు పోరాటం

(మొదటి పేజి తరువాయి)

పేరు మహా శక్తి అని అన్నారు. ఏదైనా కార్యక్రమం తలపెట్టినప్పుడు ఎన్టీఆర్ పేరుతో సంకల్పం చెప్పుకుని ప్రారంభిస్తే అది దిగ్విజయంగా నెరవేరుతుందని చెప్పారు. ఎన్టీఆర్ తెలుగుజాతి ఆస్తి అని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ జీవితాన్ని నాలుగు భాగాలుగా పరిశీలించాలన్నారు. తొలుత బాల్యంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలకోర్చి విద్యాభ్యాసం పూర్తి చేశారని చెప్పారు. రెండవ దశలో రిజిస్ట్రార్ గా ఉద్యోగం వచ్చినా నీతి నిజాయితీ బద్ధులై వున్న ఎన్టీఆర్ ఆ ఉద్యోగం లో ఇమడలేక రాజీనామా చేసి చెన్నై వెళ్లిపోయారని చెప్పారు. మూడవ దశలో ఎన్టీఆర్ మానవత్వం ప్రస్ఫుటం అయిందని తెలిపారు. దివిసీమ ఉప్పెన, రాయలసీమ కరవు, చైనా యుద్ధ సమయాలలో ఎన్టీఆర్ విరాళాలు సేకరించి బాధితులను ఆదుకున్నారన్నారు. నాలుగవ దశలో రాజకీయ రంగ ప్రవేశం చేసి ప్రజాసేవకు అంకితం అయ్యారని చంద్రబాబు ప్రశంసించారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఈనెల 28 వ తేదీన ప్రతి ఒక్కరూ వారి ఇంట్లో ఎన్టీఆర్ ఫోటో పెట్టుకొని నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు.శకపురుషుని శతజయంతి వేడుకలు శనివారం హైదరాబాద్ లో అంగరంగ వైభవంగా జరిగాయి. కేపీహెచ్ బి సమీపంలోని కైతలాపూర్ గ్రౌండ్ లో జరిగిన ఈ వేడుకలకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన అతిరథ మహారథులు హాజరయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన అభిమానులతో సభా ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఈ వేడుకల సందర్భంగా ఎన్టీఆర్ జీవిత విశేషాలతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, సీపీఐ, సిపిఎం పార్టీల అగ్రనాయకులు డి రాజా, సీతారాం ఏచూరి, టిటిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, తెలుగు, కన్నడ చిత్రసీమకు చెందిన అగ్ర కథానాయకులు రామ్ చరణ్, శివరాజ్ కుమార్, వెంకటేష్ లతో పాటు అలనాటి కథానాయికలు జయప్రద, జయసుధ, ప్రభ లతో పాటు వర్ధమాన హీరోలు, హీరోయిన్ లు అగ్రశ్రేణి నిర్మాతలు అశ్వనీదత్, మురళీమోహన్, జి ఆదిశేషగిరిరావు లతో పాటు దగ్గుబాటి పురంధ్రీశ్వరి, లోకేశ్వరి, నందమూరి రామకృష్ణ, మోహనకృష్ణ, నారా బ్రాహ్మణి, తేజస్విని, వసుంధర తదితరులు పాల్గొన్నారు. తెలుగు చిత్రసీమలో















అగ్రశ్రేణి కథానాయకుడు అయిన నందమూరి బాలకృష్ణ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆహ్వానించి సాదర స్వాగతం పలికారు. ఎన్టీఆర్ తో అనుబంధం వున్న వారందరినీ సత్కరించారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ చైర్మన్ టిడి జనార్ధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

### 100 అడుగుల విగ్రహం ఏర్పాటు

ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు పూర్తయిన అనంతరం 2024 లో వచ్చే జయంతి నాటికి ఎన్టీఆర్ వంద అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు జనార్ధన్ వెల్లడించారు. అక్కడే ఎన్టీఆర్ స్మృతులతో మెమోరియల్ ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. జనార్ధన్ నిర్ణయాన్ని టీడిపి అధినేత చంద్రబాబు అభినందించారు.





# రూ.2వేల నోట్ల ఉపసంహరణతో నల్లధనం నియంత్రణ

**మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు**

రూ.2వేల నోట్లు రద్దు చేస్తూ రిజర్వ్ బ్యాంక్ తీసుకున్న నిర్ణయం, దేశంలో నల్లధనం నియంత్రణకు దోహదపడు తుందని, రాజకీయాల్లో అక్రమమార్గాల్లో లక్షలకోట్లు పోగేసుకున్న వారికి చెక్ పెడుతూ, ఆర్బీఐతీసుకున్న నిర్ణయాన్ని తెలుగుదేశంపార్టీ పక్షాన మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు తెలిపారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ "నల్లధనంతో రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయించాలనుకునే నాయ కుల ప్రమాదకరధోరణి ప్రజాస్వామ్యానికే విఘాతంగా మారింది. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న విధానాలే అందుకు నిదర్శనం. దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు అధికమయ్యాయి. సాధారణ టీకొట్లు మొదలు కూరగాయలు అమ్మేవారు కూడా డిజిటల్ చెల్లింపులకు ప్రాధాన్యతఇస్తున్నారు. కానీ జగన్ అతనిప్రభుత్వం మాత్రం ఇసుక, మద్యం అమ్మకాల్లో డిజిటల్ చెల్లింపులు పక్కన పెట్టి, నగదులావాదేవీలకే ప్రాధాన్యత ఇస్తోంది. ఆ విధంగా వచ్చిన నగదులో ఎక్కువభాగం జగన్ నివాసమైన తాడేపల్లి భవనానికే చేరుతోంది. ఇడుపులపాయ నేలమాళిగల్లో గుట్టలుగుట్టలుగా పడిఉన్న 2వేలరూపాయల నోట్లతో వచ్చేఎన్నికల్లో గెలవాలనుకుంటున్న జగన్ రెడ్డి ఆలో చనలు పటాపంచలయ్యాయి. ఇడుపుల పాయ నేలమాళిగల్లో 2వేల రూపాయల నోట్లకట్టలు గుట్టలు గుట్టలుగా పడిఉన్నా యని విశ్వసనీయ సమాచారం. వచ్చే ఎన్నికల్లో తనవద్ద ఉన్న అక్రమసొమ్మును ఖర్చుపెట్టి ప్రజలతీర్పుని ప్రభావితంచేసి, ప్రజాస్వామ్యాన్ని పాతరేసి గెలవాలన్నదే జగన్మోహన్ రెడ్డి లక్ష్యం. డబ్బుతో రాజకీ యాలు నడపాలన్న జగన్ ఆలోచనలు ఆర్బీఐ నిర్ణయంతో పటాపం చలయ్యా యి. డబ్బులువెదజల్లి ఎన్నికల్లో గెలవాలన్న దుర్మార్గపు ఆలోచనలో జగన్ ఉన్నాడని సమాచారం. 2వేలరూపాయల నోట్లు మార్చుకోవడానికి ఆర్బీఐ సెప్టెంబర్ 30వ రకు గడువుఇచ్చింది. ఈ నేపథ్యం లో పెద్దమొత్తాల్లో ప్రతిబ్యాంకులో భారీగా జమయ్యే 2వేలరూపాయల నోట్లపై కన్నేసి, వాటివివరాలను, నోట్లవెనకున్న వ్యక్తుల వివరాలను బయటపెట్టాలని ప్రజలపక్షాన డిమాండ్ చేస్తున్నాం. పెద్ద నోట్లను రద్దుచేయాలని, అప్పుడే అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాలకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చంద్రబాబు ఎప్పటినుంచో చెబుతున్నారు. గడువులోపు 2వేల రూపాయలనోట్లు మార్చుకోవాలనుకునే ప్రయత్నాలు ముమ్మరమయ్యే పరిస్థితుల్లో అధికారులు అనుమానమున్నవారిపై నిఘాపెంచాలి. పెద్దనోట్లను రద్దుచేయాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఎప్పటినుంచో డి మాండ్ చేస్తున్నారు. రాజకీయాల్లో, వ్యాపారాల్లో వక్రమార్గాల్లో అక్రమార్జన చేసిన వారు పెద్ద నోట్లు ఎక్కువగా దాచు కునే అవకాశాలున్నాయి. పెద్దనోట్లను రద్దుచేస్తే భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఉజ్వలభవిష్యత్ ఉంటుందని, అలానే డిజిటల్ చెల్లింపులు అమలుచేస్తే పారదర్శకచెల్లింపులు జరుగు తాయని టీడీపీ అధినేత చెప్పడం జరి గింది. దేశ వ్యాప్తంగా జరిగే లావాదేవీ లన్నీ పారదర్శకంగా ఉండాలని, అప్పుడే సమాజం ఆర్థికంగా బలోపేతం అవుతుం దని చెప్పారు. పన్ను ఎగవేత దారులకు, నల్లధనం దాచుకునేవారికి పెద్ద నోట్ల వ్యవహారం పెద్దఅవకాశంగా ఉంటుందని చంద్రబాబు గతంలో అనేక వేదికలపై ప్రస్తావిం చారు. డిజిటల్ చెల్లింపుల ఆవశ్యకతపై కేంద్రప్రభుత్వం వేసిన కమిటీ లో చంద్రబాబు సభ్యులు గాఉండి పలు కీలకసూచనలు చేశారు.



ఆయనఆలోచనలకు కార్యరూపమిస్తూ ఆర్బీఐ నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం. వచ్చేఎన్నికల్లో నల్లడబ్బు కుమ్మరించి గెలవాలనుకుంటున్న జగన్మోహన్ రెడ్డి అతని పరివారం పెద్దనోట్లను మార్చుకోవడానికి భారీఎత్తున 2వేలరూపాయల్ని డంప్ చేసే అవకా శాలున్నాయి. కాబట్టివారిపై నిఘాపెడితే, పెద్దఎత్తున నల్లడబ్బు బయటపడే అవకా శాలు మెండుగా ఉన్నాయని నమ్ముతు న్నాం. రాష్ట్రంలో భారీగా 2వేలరూపా యలనోట్లు ఎవరికి కనిపించినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి. అలానే సంబంధిత అధికారులు రాష్ట్రవ్యాప్తంగా చెలామణిలోకి వచ్చే పెద్దనోట్లపై గట్టినిఘాఉంచి, వాటి లోతులను పరిశోధించాలి." అని శ్రీనివాసులు కోరారు.

---

# మంత్రి రోజాకు మేకప్ మీద ఉన్న శ్రద్ధ పర్యాటక శాఖ మీద లేదు

**రావిపాటి సాయికృష్ణ**





పర్యాటక శాఖ మంత్రి రోజాకు డబ్బు అక్రమ సంపాదన మీద ఉన్న ఆశ మేకప్ మీద ఉన్న ద్యాసలో సగమైనా పర్యాటక శాఖ మీద పెట్టి ఉంటే గుంటూరులో చంద్రబాబు నాయుడు కట్టిన శిల్పారామం నాలుగేళ్లుగా ప్రారంభానికి నోచుకోని ప్రజలకు ఉపయోగపడేది వెంటనే తుదిమెరుగులు దిద్ది శిల్పారామం ప్యారంభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ హెచ్చరించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా టూరిజం శాఖ సమన్వయంతో 4కోట్ల రూపాయల వ్యయంతో రెండెకరాల విస్తీర్ణంలో నిర్మించిన శిల్పారామం నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభానికి నోచుకోకుండా రోజురోజుకి కళావిహీనంగా తయారవుతూ ప్రహరిచుట్టూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారి ఉన్న పరిస్థితిని గమనించి శనివారం గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో తెలుగుయువత బృందం శిల్పారామం ప్రాంగణాన్ని పరిశీలించి అనంతరం ప్రహరీ చుట్టూ మందు సీసాలను ఏరివేసి స్వచ్ఛ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ టూరిజం శాఖ మంత్రిగా ఉన్న రోజాకు సొంత ఆర్భాటాలు మేక్ అప్ లు మీద ఉన్న ద్యాస అక్రమార్జన మీద ఉన్నఆశ 4 కోట్ల ప్రజాధనంతో గుంటూరులో పర్యాటక శాఖ నిర్మించిన శిల్పారామం లాంటి అపురూపమైన కట్టడాల మీద లేకపోవడం బాధాకరం అని నాలుగేళ్లగా పనులు పూర్తయిన అరకొర పనులతో ప్రారంభానికి నోచుకోకుండా శిల్పారామాన్ని మూలాన పడేశారని రోజురోజుకి పెరుగుతున్న జనాభా దృష్ట్యా తక్షణం ప్రారంభించి వేసవి దృష్ట్యా నగర ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. నాలుగేళ్లు గడుస్తున్నా టూరిజం శాఖ మొద్దు నిద్రపోవడం చూస్తుంటే ప్రజావసరాల మీద ప్రజా ధనం మీద వైకాపా ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందని వెంటనే శిల్పారామం ప్రజలకు అందుబాటులోకి తేకపోతే తెలుగుయువత పెద్ద ఎత్తున ఆందోళనతో ప్రభుత్వాన్ని పర్యాటక శాఖను ఎండగడతామన్నారు. తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా కళలకు కళారంగానికి పెద్ద పీట వేస్తూ గుంటూరులో శిల్పారామం నిర్మిస్తే ప్రజావేదికతో మొదలైన కూల్చివేతలు టిడ్కో ఇళ్లతో మొదలైన పాడుపెట్టటాలు శిల్పారామానికి కూడా శనిలా పట్టడం బాధాకరమని ప్రజలపైన పగపట్టిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కళారంగాన్ని సాంస్కృతిక రంగాన్ని తొక్కేస్తూ వికృత క్రీడ ఆడుతున్నారని ఇకనైనా టూరిజం శాఖ మొద్దు నిద్ర విడి మిగిలిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్, తెలుగుయువత జిల్లా ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు,జిల్లా అధికార ప్రతినిధి సింగు గోపి, టిఎన్టి యూసి జిల్లా అధికార ప్రతినిధి గుంటి సతీష్, తెలుగు దేశం నాయకులు అన్నలదాసు నాగరాజు,బీతం శౌరి, కుమ్మరికుంట్ల రమేష్, తెలుగుయువత నాయకులు బుల్లా కుమార్ బాబు,ఆలా సతీష్,ఆలా గంగా ధర్,పసుపులేటి సింహాద్రి,పసుపులేటి శ్రీకాంత్,ఆలా వెంకటేష్ .ఐటీడీపీ నాయకులు చీమలదిన్నె గోపి,వెంకటేష్,రాము,రాజు తదితరులు పాల్గొన్నారు.

# జగనేదో నిరుపేద అయినట్టు మాట్లాడటం విచిత్రంగా ఉంది

## మాజీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

జగన్మోహన్ రెడ్డి మాటలు వింటుంటే దొంగే, దొంగా దొంగ అన్నట్టుగా ఉన్నాయని, 4ఏళ్లలో తాను ప్రజలకు, రాష్ట్రానికి ఇది చేశానని చెప్పుకోలేకే ఆయన పేదలు పెత్తందారుల జపం చేస్తూ తానేదో నిరుపేద అయినట్టు మాట్లాడటం విచిత్రంగా ఉందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ దేశంలోనే అత్యంతధనవంతుడైన ముఖ్యమంత్రి, భారీరాజభవనాలు, వేలకోట్ల ఆస్తులున్న జగన్మోహన్ రెడ్డి పేదవాడా?

"భారతదేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. 28రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆస్తులన్నీ కలిపినా జగన్ ఆస్తికి సరితూగవు. ఇంతఆస్తి, విశాలమైన భారీ రాజభవనాలు, వేలకోట్లఆస్తులున్న జగన్మోహన్ రెడ్డి పేదవాడా...పెత్తందారా అనేది ప్రజలే ఆలోచించుకోవాలి. రెండునెలలకు మార్చే జగన్ చెప్పులఖరీదే రూ.1.34.000లు. ఆయన తాగే నీళ్లు 750 మిల్లీలీటర్ల బాటిల్ ఖరీదు రూ.5.499లు. పేదవాడు రూ.5.500 లు పెట్టి నీళ్లు తాగతాడా? తాడేపల్లినుంచి 25కిలోమీటర్లదూరంలో ఉన్న తెనాలికి కూడా హెలికాప్టర్లో వెళ్లే జగన్మోహన్ రెడ్డి పేదవాడా..పెత్తందారో ఆయనే చెప్పాలి. ఎక్కడికివెళ్లాలన్నా గంటకు రూ.25 లక్షలు వెచ్చించి ప్రత్యేకవిమానాల్లో ప్రయాణించే జగన్ పేదవాడా? పేదవాడు అనే మాటకూడా తానుపేదవాడిని అంటున్న జగన్ మాటలకు చిన్నబోతుంది. విజయసాయి రెడ్డి, వై.వీ.సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, శేఖర్ రెడ్డి, మిథున్ రెడ్డి.. ఈ విధంగా జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఉండేవాళ్లంతా పెత్తందారులో..పేదలో జగనే సమాధానం చెప్పాలన్నారు. పేదల కు రాజధానిలో ఇళ్లస్థలాలు ఇవ్వడాన్ని తాముతప్పపట్టడంలేదు. ఎలాంటి వివాదాలు లేని భవిష్యత్ లో పేదలకు ఇబ్బందులురాని స్థలాలు ఇవ్వాలన్నదే మా డిమాండ్ అన్నారు. రాజధానిలో పేదలకు ఇళ్లస్థలాలు ఉండకూడదా.. ఒక సెంటు పట్టాఇస్తే తప్పేమిటి అని జగన్ అతని మంత్రులు, అధికారపార్టీనేతలు ప్రశ్నిస్తున్నారు. తప్పని ఎవరూ అనడంలేదు. కానీ రాజధాని మాస్టర్ ప్లాన్లో పేదలకోసం 5శాతంభూమి ఇళ్లనిర్మాణంకోసం కేటాయిస్తే, దానిలో కాకుండా వివాదాల్లో ఉన్నస్థలంలో ఎందుకు పట్టాలు ఇస్తున్నాడు? జగన్మోహన్ రెడ్డి పేదలకు ఇస్తానంటున్న సెంటుపట్టాలపై వారికి ఎలాంటిహక్కులు ఉండవని, అవి తాకట్టుకు, రుణం పొంద డా నికి వీలులేదని పట్టాలపై ముద్రించి ఇవ్వాలని సాక్షాత్తూసుప్రీంకోర్టే చెప్పలేదా? ఎలాంటివివాదాలులేని, భవిష్యత్ లో పేదలకు ఇబ్బందులు రాని భూముల్ని వారికి, ఇళ్లస్థలాలకు ఇవ్వాల న్నదే తమ డిమాండ్ అని ఆయన అన్నారు. రాజధానిని విధ్వంసం చేయా లన్న తనకుట్రలో భాగంగానే జగన్మోహన్ రెడ్డి సెంటుపట్టాల పేరుతో పేదల్ని వంచిస్తున్నాడు. రాజధానిలో అంత ర్భాగమైన ఎలక్ట్రానిక్ సిటీ నిర్మాణ ప్రదేశంలో జగన్ పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించడం సదరుసిటీ నిర్మాణాన్ని అడ్డుకోవడం కాదా? రాజధానిని విధ్వంసం చేయాలన్న తనకుట్రకు అనుగుణంగానే జగన్ పేదలకు ఇంటి పట్టాలని చెప్పివారిని మోసగిస్తున్నాడు. ఒకరైతు రాజధానికి ఎకరంభూమిస్తే దానిలో 25సెంట్లు అతనికి తిరిగిచ్చి, మిగిలిన 75సెంట్లు మాత్రమే ప్రభుత్వం తీసుకుంది. రైతునుంచి ప్రభుత్వం తీసుకున్న 75సెంట్లభూమిలోనే చంద్రబాబుగారు పేదలనివాసానికి 5శాతం భూమిని కేటాయించారు. పేదలఇళ్లనిర్మాణానికి గతప్రభుత్వం కేటాయించిన భూమిని కాకుండా, వేరేనిర్మాణాలకు కేటాయించిన స్థలాన్ని వారికివ్వడంలోని ఆంతర్యం ఏమిటో జగన్మోహన్ రెడ్డే సమాధానంచెప్పాలి. టీడీపీప్రభుత్వం రాజధాని నిర్మాణాన్ని నవనగరా లుగా నిర్మించాలని భావించింది. దానిలో భాగంగా ఎలక్ట్రానిక్ సిటీ రూపకల్పనకు శ్రీకారం చుట్టింది. ఎలక్ట్రానిక్ సిటీ నిర్మించాలనుకున్న ప్రదేశంలో జగన్ పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించడం సదరుసిటీ నిర్మాణాన్ని అడ్డుకోవడం కాదా? ఎలక్ట్రానిక్ సిటీ పూర్తయితే రాష్ట్రంలో ఎంతోమంది పేదలబిడ్డలకు రాజధానిప్రాంతంలోనే మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. పేదలబిడ్డలకు మంచి ఉద్యోగాలు రాకూడదా.. పేదవాడు ఎప్పటికీ పేదవాడిగానే ఉండిపోవాలన్న జగన్మోహన్ రెడ్డి అటుపేదల్ని, ఇటు యువతను వంచిస్తూ ఇళ్లపట్టాల నాటకానికి తెరలేపాడు.జగన్మోహన్ రెడ్డికి నిజంగా పేదలపై అంతప్రేమాభిమానాలే ఉంటే, చంద్రబాబు రాష్ట్రంలో పేదలకోసం కట్టిన లక్షలాదిటిడ్కోఇళ్లను 4ఏళ్లుగా వారికి ఎందుకు ఇవ్వలేదు? పేదవాడు కూడా ధనవంతుడిమాదిరిగా నివసించా లని 2/2 వెట్రిఫైడ్ టైల్స్, గ్రానైట్ కిచెన్ ఫ్లాట్ ఫామ్, ఎస్.ఎస్.షింక్, వాల్ పుట్టీవేసిన గోడలు, టైల్స్, వెస్టన్ కమోడ్ తోకూడిన బాత్రూమ్, కప్ బోర్డ్స్, ఎలక్ట్రిఫికేషన్, ప్లంబింగ్ తోకూడిన ఇళు నిర్మించి ఉచితంగా పేదలకు అందించా లనుకున్న చంద్రబాబు పేదలపక్షపాతా.. పనికిరాని సెంటుముంపు పట్టాఇచ్చి చేతులు దులుపుకుంటున్న జగన్ పేదలపక్షపాతా అని ప్రశ్నించారు. జగన్మోహ న్ రెడ్డికి నిజంగా పేదలపై అంతప్రేమ, అభిమా నమే ఉంటే గతంలో రాజధానిప్రాం తంలో చంద్రబాబు పేదలకోసం కట్టిన లక్షలాదిటిడ్కోఇళ్లను 4ఏళ్లుగా వారికి ఎందుకు కేటాయించ లేదు? జగన్ అధికారంలోకి వచ్చాక టిడ్కోఇళ్లను పాడుపెట్టాడుగానీ పేదలకు ఇవ్వలేదు. సకలసౌకర్యాలతో, అధునాతన హంగుల తో చంద్రబాబు పేదల కోసం నిర్మించిన ఇళ్లను వారికివ్వని జగన్, ఎక్కడో జనావాసాలకుదూరంగా నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో సెంటుపట్టాలు ఇవ్వడం వారిని వంచించడంకాదా? పేదల్ని ఎక్కడోదూరంగా నివాసముం డేలాచేస్తూ, జగన్ అన్నివర్గాలకు వారిని దూరం చేస్తున్నాడన్నది నిజంకాదా? చంద్రబాబు పేదలకోసం నిర్మించిన టిడ్కోఇళ్లను గ్రానైట్ ఫ్లోరింగ్, అన్నివసతులతోకూడిన కిచెన్, వెట్రిఫైడ్ టైల్స్ ఫ్లోరింగ్, వాల్ కేర్ వేసిన గోడలు, 7అడుగులవిశాలమైన టాయ్ లెట్, యాంటిస్కిడ్ టైల్స్ ఫ్లోరింగ్, టాయ్ లెట్, కిచెన్ లలో ఎక్కడికక్కడే నీటిట్యాప్ లు, అన్నిగదులకు ఎలక్ట్రిఫి కేషన్, ప్లంబింగ్ వంటి ఆధునిక సౌకర్యా లతో ధనవంతుల ఇళ్లమాదిరిగా నిర్మిం చారు. ఇంటి బయట 60అడుగుల విశాలమైన రోడ్లు, ప్రత్యేకమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటుచేశారు. కరెంట్ సమస్యలేకుండా ప్రతి ఫ్లాట్ కు విడివిడిగా ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటుచేశారు. ట్రాన్స్ ఫార్మర్లతోపాటు ప్రతిటిడ్కో గృహసముదా యానికి కలిపి 33కే.వీ సబ్ స్టేషన్, ఎస్.ఎస్.వాటర్ ట్యాంక్, టాయ్ లెట్స్ క్లీనింగ్ కు ఎస్టీపీ ట్యాంక్, పార్కులు, పీ.హెచ్.సీలు, అంగన్ వాడీ భవనాలు, ఇతర దుకాణసము దాయాలకు వీలుగా కాంప్లెక్స్‌ల నిర్మాణంచేపట్టారు. ధనవంతులు ఉండే విల్లాలకు ఏమాత్రం తీసిపోనివిధంగా చంద్రబాబు పేదలకోసం రాష్ట్రవ్యా ప్తంగా లక్షలటిడ్కోఇళ్లు నిర్మించారు. పేదలకు రూపాయి ఖర్చు లేకుండా వారిసొంతింటి కలను నిజం చేసిన చంద్రబాబు పేదలపక్షపాతా.. ఎక్కడో నివాసాలకు దూరంగా పనికిరాని సెంటుపట్టాలు ఇస్తున్న జగన్మోహన్ రెడ్డి పేదలపక్షపాతా? అధునాతన సౌకర్యాల తోకూడిన టిడ్కోఇళ్లు పేదలకు అవసరం లేదన్న సంకుచితమనస్తత్వం తోనే జగన్ నివాస సముదాయాలకు దూరంగా పనికిరాని సెంటుపట్టాలు ఇస్తూ, వాటిలో సొంత ఖర్చుతో ఇళ్లుకట్టుకోండి అంటు న్నాడు. జగన్ పేదలకు ఇచ్చిన సెంటు పట్టా విస్తీర్ణం కంటే ఆయన ప్యాలెస్ లోని బాత్రూమ్ విస్తీర్ణమే ఎక్కువ. జగన్ రాజధానిలో పేదలకు ఇస్తున్న సెంటుఇళ్ల ప్లాట్ ఖరీదు కేవలం రూ.2లక్షలే. చంద్రబాబు పేదలకోసం కట్టించిన టిడ్కో ఫ్లాట్ ఖరీదు రూ.25లక్షలు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చేసెంటుస్థలంలో అదికూడా ముంపుప్రాంతలో ఇస్తే, వాటిలో పేదలు ఇళ్లు ఎలాకట్టుకోవాలి? జగన్ ఇచ్చిన సెంటుపట్టా లే అవుట్ చూస్తే, 48గజాల సెంటుకు ఫ్రంట్ రోడ్, రైట్..లెఫ్ట్..బ్యాక్ ఇతరులఇళ్లపట్టాలతో ఎదురుగా తప్ప, మిగిలిన మూడువై పులా వెంటిలేషన్ లేని పరిస్థితి. వెంటిలేషన్ కోసం సెంటు పట్టా లో ఇంటినిర్మాణం చేయాలనుకుంటే, మూడువైపులా స్థలం వదిలి నిర్మాణం చేస్తే, ఇంటినిర్మాణానికి చివరకు 28 గజాలే మిగులుతుంది. ఆ 28గజాల్లో కిచెన్, బాత్రూమ్, బెడ్ రూమ్ ఎంతవి స్తీర్ణంతో ఉండాలి. వాటిలో నలుగురు సభ్యుల కుటుంబం నివసించడం సాధ్య మయ్యేపనేనా? జగన్మోహన్ రెడ్డి రాజప్రా సాదాల్లోని బాత్రూమ్ విస్తీర్ణంకంటే, ఆయనపేదలకు ఇచ్చిన సెంటుపట్టాల విస్తీర్ణమే తక్కువ. చంద్రబాబు టిడ్కోఇళ్ల సముదాయాల్లో 60అడుగుల రోడ్లువేస్తే, జగన్ ఇచ్చే సెంటుపట్టా భూముల ప్లాన్లో కేవలం 20అడుగులరోడ్డుమాత్రమే ఇచ్చాడు. తన బాత్రూమ్ పాటిస్థలాన్ని కూడా ఇళ్లనిర్మాణానికి పేదలకు ఇవ్వలేని జగన్మో హన్ రెడ్డి పేదల పక్షపాతా? సకలభోగాలు, హంగులు, ఆర్భాటాలు, అధికారం అంతా జగన్మోహన్ రెడ్డే అనుభవించాలి. పేదలుమాత్రం చీకటికొట్లలాంటి సెంటుపట్టాభూముల్లో ఇళ్లుకట్టుకొని వాటిలో మగ్గిపోవాలన్నదే జగన్ కోరిక. జగన్ సెంటుపట్టాభూముల్లో వేసిన లే అవుట్లు అన్నింటిలో 20 అడుగులరోడ్లే ఇచ్చాడు. పంచాయతీల్లో ఇంటినిర్మాణానికి అనుమ తి కావాలంటే నిబంధన లప్రకారం కనీసంగా 33 అడుగులరోడ్డు ఉండాలి. తన ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల్ని తానే ఉల్లంఘించి, తాను 48గజాల స్థలంలో పేదలకోసం నిర్మిస్తాను అంటున్న ఇళ్లకు మాత్రం కేవలం 20అడుగులరోడ్డా? 20 అడుగుల రోడ్డులో డ్రెయిన్స్, వాటర్ లైన్, ఎలక్ట్రికల్స్ లైన్స్ వేయడానికి 8అడుగులుపోగా చివరకు రోడ్డుకి మిగిలేది కేవలం 12అడుగుల రోడ్డులో స్కూల్ బస్సు, ఆటో ఎదురుపడితే తప్పుకోవడంకూడా సాధ్యంకాదు. ఇరుకైన రోడ్లు, నివాసానికి పనికిరాని ఇళ్లలో పేదలు ఎలా నివాసముండాలో జగనే సమాధానంచెప్పాలి. రాజధానిలో జగన్మోహన్ రెడ్డి ఇస్తున్నాను అంటున్న సెంటు పట్టా ఖరీదు కేవలం రూ.2లక్షలే. ఇదేరాజధానిలో చంద్రబాబు కట్టించిన టిడ్కో ఫ్లాట్ ఖరీదు రూ.25లక్షలు. రాజధానిలో పేదవాడికి మోసం. దగాతోకూడిన రూ.2లక్షల విలువైన సెంటు పట్టాఇచ్చి చేతులు దులుపుకునే వాడు పేదలద్రోహి. 25లక్షల విలువైన ప్లాట్ ను ఉచితంగా నిర్మించి ఇస్తున్న చంద్రబాబు నిజమైన పేదల పక్షపాతి అన్నారు. పనికిరాని సెంటుపట్టాలు మాకువద్దు అని ప్రజలే అంటున్నారు. చంద్రబాబు అన్ని సౌకర్యా లు, హంగుల తోకట్టించిన టిడ్కోఇళ్లే ఇష్టపడుతు న్నారు. పేదలకు రూపాయి ఖర్చులేకుండా చంద్రబాబుప్రభుత్వమే టిడ్కోఇళ్లు నిర్మించింది. వారికయ్యేఖర్చు కేవలం గృహప్రవేశం ఖర్చుమాత్రమే. రూపాయి ఖర్చులేకుండా పేదలకు అన్నిసౌకర్యాలతో ఇళ్లు నిర్మించిన చంద్రబాబు పేదలపక్ష పాతా? పేదలకోసం కట్టిన టిడ్కోఇళ్లను వారికి కేటాయిం చకుండా, వారిని సెంటుపట్టాభూముల్లో మగ్గిపొమ్మంటున్న జగన్మోహన్ రెడ్డి పేదలపక్షపాతా? ముఖ్యమంత్రికి నిజంగా పేదలకు ఇళ్లు కట్టించాలనే ఆలోచనే ఉంటే, రాజధాని లో గతంలో చంద్రబాబు వారి నివాసానికి కేటాయించిన భూముల్లోనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. మాస్టర్ ప్లాన్ డిజైన్ ప్రకారమే చంద్రబాబు రాజధానిలో పేదల నివాసానికి 5శాతంభూమిని కేటాయించారు.



చైతన్యరథం

# శక పురుషుని శతజయంతి వేడుకలు

### హరియాణా గవర్నర్ దత్తాత్రేయ

శక పురుషుడు పుస్తకాన్ని ఆవిష్కరించిన హరియాణా గవర్నర్ దత్తాత్రేయ నీతికి, నిజాయితీ, క్రమశిక్షణకు ఎన్టీఆర్ మారుపేరు. పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దుచేసిన మహానేత ఎన్టీఆర్. తెలుగు ప్రజల హృదయాలు గెలుచుకున్న నేత ఎన్టీఆర్. మండలాలు ఏర్పాటు చేసి అధికార వికేంద్రీకరణ చేసిన నేత ఎన్టీఆర్. ఢిల్లీలో తెలుగు పవర్ తెలియజేసిన నేత ఎన్టీఆర్ అని అన్నారు.

### పురందేశ్వరి

కళామతల్లి ముద్దుబిడ్డ ఎన్టీఆర్. ఏఎన్ఆర్‌ను బాబాయ్ అని పిలిచేవాళ్లం. ప్రజలు కోరుకున్నట్లు పరిపాలన చేసిన నేత ఎన్టీఆర్.

### సినీ హీరో వెంకటేష్

ఎన్టీఆర్ సినీ పరిశ్రమకు చేసిన సేవ గురించి మాట్లాడాలి అంటే అర్హత ఉండాలి. శత జయంతి వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టం. భౌతికంగా ఎన్టీఆర్ లేకపోయినా ప్రజల గుండెల్లో ఉన్నారు. ఎన్టీఆర్ తో నటించలేకపోవడం బాధాకరం.

### బోయపాటి శ్రీను

సినిమాల ద్వారా సోషల్ ఇంజినీరింగ్ చేసిన వ్యక్తి ఎన్టీఆర్. సినిమాలతో ఎన్టీఆర్ కుటుంబ విలువలను తెలియజేశారు.

### సినీ హీరో అక్కినేని నాగచైతన్య

అక్కినేని, ఎన్టీఆర్ స్నేహం నేటి నటులకు ఆదర్శం. తెలుగు రాష్ట్రాల్లో సంస్కరణలతో పాటు.. అభివృద్ధి చేసిన నేత ఎన్టీఆర్. నటుడిగా.. సీఎంగా ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ దేవుడు.

### జయసుధ

ఎన్టీఆర్ తో కలిసి చాలా సినిమాల్లో నటించా. ఎన్టీఆర్ వద్దే క్రమశిక్షణ నేర్చుకున్నా. ఎన్టీఆర్ ఆఖరి చిత్రంలో నటించడం గొప్ప అనుభూతి.

### ఆర్ నారాయణమూర్తి

భారతరత్న ఎవరి సొత్తూ కాదు. ఎన్టీఆర్ కు భారతరత్న రాకపోవడం వెనుక కుట్ర ఉంది - ఎన్టీఆర్‌కు భారతరత్న ఎందుకు ఇవ్వరో కేంద్రం చెప్పాలి - ఎంజీఆర్ కంటే ఎన్టీఆర్ తక్కువ? - నేషనల్ ఫ్రంట్ పెట్టి దేశానికి స్ఫూర్తిని నింపిన నేత ఎన్టీఆర్ - తెలుగు రాష్ట్రాల సీఎంలు ఎన్టీఆర్‌కు భారత రత్న కోసం కృషి చేయాలి - ఎన్టీఆర్ కు భారతరత్న కోసం కేంద్రంతో కొట్లాడాలి.

### డి.రాజా

ఎన్టీఆర్.. గొప్ప నటనతో ప్రజల మనసులు దోచుకున్నారు ఎన్టీఆర్.. రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఎన్టీఆర్ చాలా సున్నిత మనస్తత్వం కలిగిన రాజకీయ నేత. ఏపీలో సంస్కరణలు తెచ్చిన నాయకుడు. పేదల కష్టాలు తెలిసిన నిజమైన నాయకుడు. అందుకే ఎన్టీఆర్ ను అందరూ యుగ పురుషుడు అంటారు.

### సినీ నటుడు మురళీమోహన్

నటనలో ఎన్టీఆర్ కు ఆయనే సాటి. సినీ పరిశ్రమలో నన్ను ఎన్టీఆర్ తమ్ముడు అనేవారు. భారత రత్న ఇవ్వకపోవడం బాధాకరం.

### సినీ హీరో రామ్‌చరణ్

రాముడు, కృష్ణుడి గురించి మాట్లడలేము. తెలుగుకు ఒక గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్.. నాకు ప్రత్యేకంగా బ్రేక్ ఫాస్ట్ వడ్డించారు. తెలుగు ఇండస్ట్రీ ఉన్నంతకాలం ఎన్టీఆర్ పేరు ఉంటుంది.

### జయప్రద

ఎన్టీఆర్ తో కలిసి చాలా సినిమాల్లో నటించడం ఆనందంగా ఉంది. క్రమశిక్షణ ఎన్టీఆర్ వద్ద నేర్చుకున్నాను.

### అశ్వినిదత్

ఎన్టీఆర్ కాల్ షీట్స్ కోసం వెళ్తే నన్ను ఆశీర్వదించారు. ఎన్టీఆర్ చిరస్మరణీయులు.














చైతన్యరథం
https://www.telugudesam.org/



జగన్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో విద్యుత్ చార్జీల మోతతో సామాన్యుల నడ్డి విరుస్తూ ప్రజలపై తీవ్ర భారాన్ని మోపుతున్నారన్నారు.

- కోండ్రు మురళీమోహన్, మాజీ మంత్రి

## ఆంధ్రుల ఆత్మవిశ్వాసానికి ప్రతీక ప్రకాశం పంతులు



ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి, భారత స్వతంత్ర సమరయోధుడు, సుప్రసిద్ధ జాతీయ ప్రజానాయకుడు, ప్రకాశం బ్యారేజ్ నిర్మాణ కర్త ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 67వ వర్ధంతి సందర్భంగా విజయవాడ ప్రకాశం బ్యారేజ్ వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి జలవనరుల రంగ నిపుణులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## తప్పుడు కథనాలను ప్రచురించడం హాస్యాస్పదం



కరెంట్ కోతలు జగన్ కమిషన్‌ల దోపిడిపై భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు పత్రిక సమావేశం నిర్వహించి ఆంధ్ర రాష్ట్రంలో జగన్ విద్యుత్ దోపిడిని వివరిస్తూ జగన్ కమిషన్ల దోపిడీ ఏ రకంగా చేస్తున్నాడో అవినీతి వల్ల రాష్ట్ర వినియోగదారులపై పడే 57188 కోట్లు రూపాయలు భారాన్ని ప్రజలపై మోపి అధిక ధరలకు విద్యుత్తును కొనుగోలు చేసి స్వలాభం చూసుకుంటున్న ఈ ప్రభుత్వ పెద్దలు తప్పుడు కథనాలను సాక్షి అనే వైసిపి కరపత్రంలో ప్రచురించడం హాస్యాస్పదమని గ్రామాల్లో ప్రజలు అమావాస్యలో చంద్రుని చూసి మురిసిపో తున్నారని గడపగడపకు వైయస్సార్ కార్యక్రమంతో గ్రామాలకు వెళ్తే తగిన బుద్ధి చెప్తారని ఎద్దేవా చేశారు.



శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన 12 కుటుంబాలు రవి, తేజ, రాము, మణికంఠ, వెంకీ, సునీల్, విసాక్, వెంకటేష్, చంద్రశేఖర్, అది, వంశీ తదితరులు వైసిపి పార్టీలోకి మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు.

## రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెడుతున్న జగన్: కోండ్రు

73 ఏళ్ల రాష్ట్ర చరిత్రలో 20 మంది ముఖ్యమంత్రులు 7 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే చంద్రబాబు నాయుడు ఒక్కరే 15 వేల మెగావాట్లు ఉత్పత్తి చేయించిన ఘనత చంద్రబాబుకు దక్కిందని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ అన్నారు. సీఎం జగన్ అసమర్ధత అవినీతి వల్లే విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తమైంద ని రాష్ట్రాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెడుతున్న సీఎం జగన్‌పై ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారన్నారు. సీఎం జగన్ అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారం మోపారు.క్విడ్ ప్రోకోలకు ప్రభుత్వ విద్యుత్ సంస్థల్లో వాటి సామర్థ్యం మేరకు ఎందుకు విద్యుత్ ఉత్పత్తి చేయడంలేదు ? జగన్ బినామీ ప్రయివేటు విద్యుత్ సంస్థల వద్ద కమీషన్లకు అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు కమీషన్ల కోసం కృత్రిక కొరత సృష్టిస్తూ బహిరంగ మార్కెట్ లో అధిక ధరలకు రూ.12 వేల కోట్లకుపైగా ఖర్చు చేశారని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే



200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా విస్మరించి మాటమార్చి మడం తిప్పారన్నారు. కరెంట్ చార్జీలతో ఏడాదికి 1400 కోట్ల భారం పెంచుతున్నారన్నారు.రాష్ట్ర విభజనతో ఏర్పడిన 22.5 మిలియన్ల విద్యుత్ లోటును 100 రోజుల్లో అధికమించిన నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ విజనరీ చంద్రబాబు మిగులు విద్యుత్ ఉత్పత్తి చేసి ఇతర రాష్ట్రాలకు అమ్మి లాభాలు సాధించిన ఘనత చంద్రన్న ప్రభుత్వానికి దక్కిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో విద్యుత్ చార్జీల మోత సామాన్యుల నడ్డి విరుస్తూ ప్రజలపై తీవ్ర భారాన్ని మోపుతున్నారన్నారు. అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ షిర్డీ సాయి ఎలక్ట్రికల్ వద్ద రూ.60వేలు ధర ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కురూ.1.30 లక్షలకు ఎందుకు కొంటున్నారని ప్రశ్నించారు. నాసిరకం పరికరాల వల్లే థర్మల్ ప్లాంట్లలో విద్యుత్ బ్రేక్ డౌన్లు సాంకేతిక లోపంగా కలరింగ్ కూకట్ పల్లిలో 11 ఎకరాలు హిందుజా నుండి కొట్టేసి క్విడ్ ప్రోకోగా వారికి 2,800 కోట్లు ఇస్తున్నారన్నారు.స్మార్ట్ మీటర్లలో రూ.18 వేలు విలువ గల దాన్ని రూ.30 వేలకు కొనుగోలు చూస్తూ ఖర్చు చేయబోయే రూ.31 వేల కోట్లలో రూ.12 వేల కోట్లు కమీషన్ కొట్టేస్తున్నారు.ఈ భారాలు విద్యుత్ వినియోగదారులపై మోపారన్నారు. సెకీ ఒప్పందం ద్వారా రూ.20 వేల కోట్లు భారం విద్యుత్ వినియోగ దారులపై వేసారు.విద్యుత్ చార్జీల పెంపు తో ప్రజలకు షాక్ ఇస్తూ వైసీపీ సర్కారు పెంచుకుంటూ పోతుందన్నారు.పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.25 వేల కోట్లకు పైగా అప్పు తీసుకొచ్చి ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని కోండ్రు డిమాండ్ చేశారు.

## సాక్షి పత్రికలో అసత్యప్రచారాన్ని ఖండించిన కోళ్ల లలిత



లక్కవరపుకోట మండలం, ఎల్.కోట గ్రామంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి, వారి నివాసం వద్ద కరెంట్ కోతలు, ఛార్జీల పెంపులపై సాక్షి దినపత్రికలో అసత్యప్రచారాన్ని ఖండిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ రెడ్డి లూటీ, అవినీతి కారణముగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారాన్ని మోపారని అన్నారని అన్నారు. జగన్ బినామీ ప్రైవేటు విద్యుత్ సంస్థల వద్ద కమిషన్లు అధికంగా రేట్లకు విద్యుత్తు కొనుగోలు, కమిషన్ కోసం కృతిక కొరత సృష్టిస్తూ బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు 12 వేల కోట్లపైగా ఖర్చు చేశారని ఆరోపించారు. అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ షిర్డీ సాయి ఎలక్ట్రికల్ వద్ద రూ.60 వేలు ధర ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు రూ.లక్షల ముప్పై వేలకు ఎందుకు కొంటున్నారని ప్రశ్నించారు. ఇలాంటి నాసిరకం పరికరాలు వల్లే థర్మల్ ప్లాంట్ లో విద్యుత్ బ్రేక్ డౌన్లు, సాంకేతిక లోపాలు వస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఒక యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచింది లేదని తెలిపారు. కరెంటు కోతలు బాగా పెరిగి, పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ప్రకటించా రని ఎద్దేవా చేశారు. సేవలు నామమాత్రమైనప్పుడు చార్జీలు భారీగా పెంచడం ఎందుకు, ఇందుకు కారణం ప్రభుత్వ అసమర్థత అవినీతి కాదా అని ప్రశ్నించారు. ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచురిస్తున్న సాక్షి దినపత్రికలో అసత్యప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ మీడియా సమావేశంలో సాక్షి దినపత్రిక ను చించివేశారు. సమాజానికి నాలుగో స్తంభం అయినా సాక్షి మీడియా సంస్థను అడ్డం పెట్టుకొని రాష్ట్ర ప్రజలను నమ్మబలికి మోసం చేయలేరని, వైకాపా ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి, జగన్‌ని శాశ్వతంగా ఇంటికి పంపడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు.

## ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కోండ్రు

విజయనగరం లో గల మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు బంగ్లాలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీ మోహన్, ఈ కార్యక్రమంలో కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ చంద్రబాబు చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, విద్యుత్ సంస్కరణలు దేశానికి నూతన మార్గ నిర్దేశనం చెయ్యటమే కాకుండా,చంద్రబాబు నోట ముందుగా వచ్చిన సంపద సృష్టి అన్న పదం రాజకీయ నేతలనే కాదు ఆర్థికవేత్తలను,పారిశ్రామికవేత్తలను సైతం ఆకర్షించచిం దన్నారు. సమర్థవంతమైన ఆర్థిక విధానాలే నిజాయితీగల



రాజకీయాలకు బాటలు అని నమ్మి, ఆర్థిక సంస్కరణల ద్వారా నిరూపించి చూపిన మొదటి ఆర్థిక రాజకీయవేత్త చంద్రబాబు అన్నారు.పదిలక్షల కొట్లకు పైగా అప్పుల ఊబిలో ముంచిన సీఎం జగన్‌కి రాబోయే రోజుల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెపుతారన్నారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్నిరంగాల్లో వైఫల్యం అయిందని అడ్డగోలుగా నిత్యావసర ధరలు, ఇసుక మాఫియా, రాష్ట్రంలో తీవ్రమైన తాగునీటి సమస్య,రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం విజయనగరం జిల్లా ఇంఛార్జి లు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



అంత్యంత విలాసవంతమైన జీవితం గడుపుతున్న జగన్ బహిరంగ సభలు, మీడియా ముందు మాత్రం తాను ఒక పేదవాడనిని చెప్పుకోవడం హాస్యాస్పదం

– యార్లగడ్డ సుచిత్ర, రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి





తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు తీర్మానాలపై కమిటీ సభ్యులతో చర్చిస్తున్న యనమల రామకృష్ణుడు, కాల్వ శ్రీనివాసులు, నిమ్మల రామానాయుడు, బూర్ల రామాంజనేయులు, గురజాల మాల్యాద్రి, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, నాల్డెడ్ సెంటర్ సిబ్బంది తదితరులు

# అల్లవరంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి






అల్లవరం మండలంలోని సామంతకుర్రు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కాకిలేటి సూర్యప్రకాసం అధ్యక్షతన జరిగిన "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమంలో ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలన తుగ్లెక్ పాలన చేస్తున్నాడని, ప్రజలందరూ ధరలు పెరిగిపోయి నాన్న అవస్థలు పడుతున్నారని కనీసం ప్రభుత్వం ధరలు తగ్గించి వారిని ఆదుకోవాలన్నారు. సమంతకుర్రు గ్రామంలో గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుమారు 5 కోట్ల రూపాయలతో గ్రామని అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో కూడా గ్రామాన్ని మరింత సుందరంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వేగిరాజు వెంకటరాజు, దాట్ల గోపిరాజు, కడలి వెంకటేశ్వరరావు, వడ్డి సుభాషిని, కొల్లు విష్ణుమూర్తి, కొప్పిశెట్టి రామకృష్ణ రావు, వడ్డి ఎలీషరాజు, మామిడి శెట్టి శ్రీరామ్, రాసూరి రాంబాబు, తోట నరసింహారావు, పరసా కిరణ్, గూడూరి పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన బీసీ, ముస్లిం జాతులపై టిడిపి ప్రత్యేక దృష్టి



ముస్లింలలోని అత్యంత వెనుకబడిన వర్గాలైన నూర్బాషా/దూదేకుల, మోలీ సాయిబులుగా పిలవబడే సంచార ముస్లింలు నివసిస్తున్న వేమగిరి గ్రామంలో టీడీపీ నూర్బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్‌లి ఆధ్వర్యాన టీడీపీ మైనార్టీ సభ్యులు, నూర్బాషా సాధికార సమితి సభ్యులు బీసీ పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక సమస్యలను అక్కడి ప్రజలు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. తీర్థాలు, జాగరాలలో స్టిక్కర్లు ,ఫాన్సీ సామానులు అమ్ముకుంటూ సంచార జీవితం గడుపుకుంటామని, మా వ్యాపారాలకు ఆర్థిక సహాయం అందటంలేదని వాపోయారు. అలాగే చాలామందికి ఇళ్ళు లేవని,ఉన్న ఇళ్ళకు పెర్మనెంట్ పట్టాలు యిప్పించాలని కోరారు. అలాగే చదువులేకపోవడం తదితర ప్రభుత్వ ఆంక్షల వల్ల పెళ్లికానుక(షాదీ తోఫా) మాకు అందటంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. పెళ్ళీడుకొచ్చిన సుమారు తొమ్మిది మంది యువతులకు ఆర్థిక యిబ్బందుల వల్ల వివాహాలు చేయలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు.

# అధికారం కోసం అబద్ధాలు, అధికారం వచ్చాక అవాస్తవాలు ఇదే సాక్షి దినచర్య !



2014 విభజన నాటికి 22.5 మి. యూనిట్ లోటు విద్యుత్ ఉన్న విభజిత ఆంధ్ర ప్రదేశ్ ను 9529 మెగావాట్ల నుండి 19080 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం పెంచి టిడిపి హయాంలో వినియోగ దారులకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేసిందని, పరిశ్రమలు మూడు షిఫ్టులలో పనిచేసాయని, రైతులకు పగటి పూట 9 గంటలు ఉచిత విద్యుత్ , ఆక్వా రంగానికి యూనిట్ ధరల్లో సబ్సిడీ ఇవ్వటమే కాక దళితులకు 75 యూనిట్ ల ఉచిత విద్యుత్, నాయి బ్రాహ్మణుల సెలూన్ లకు విద్యుత్ వాడకంలో సడలింపు ఇవ్వటమే కాక ఇతర రాష్ట్రాలకి విద్యుత్ అమ్మే స్థాయికి తెచ్చి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్ది జగన్ చేతిలో పెట్టారని , 73 ఏళ్ళ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో 20 మంది ముఖ్యమంత్రులు 7వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే నారా చంద్రబాబు నాయుడు ఒక్కరే 15 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారని పెందుర్తి తెలిపారు. 2014-2019 మధ్యలో సాక్షి రాసిన కథనాలు చంద్రబాబు 6లక్షల కోట్ల అవినీతి, ఇన్సైడర్ ట్రేడింగ్,పింక్ డైమండ్ చోరీ, చంద్రబాబు వాటర్ బాటిల్, నారా లోకేష్ బ్రేక్ ఫాస్ట్, డేటా చోరీ, ఓట్ల తొలగింపు, ఫైబర్ గ్రిడ్‌లో అక్రమాలు, స్కిల్ డెవలప్మెంట్ అవకతవకలు,లేని ఇన్నర్ రింగ్ రోడ్డులో అవకతవకలు, దళితుల అసైన్డ్ భూములు అన్యాక్రాంతం, ఇసుక దోపిడీ. పట్టిసీమ కుంభకోణం. పోలవరంలో అవినీతి, 35 మంది కమ్మ డిఎస్‌పిలు, ఇసుక దోపిడీ . నారాసుర రక్త చరిత్ర ఇలా కొన్ని వందల అబద్ధాలు చెప్పారని అధికారంలో ఉన్నా ఒక్కటీ కూడా నిరూపించలేకపోయారనీ, అధికారంలోకి రావటానికి అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చాక కూడా అవాస్తవాలు చెప్పి ప్రజలను ప్రక్క దారి పట్టిస్తున్న సాక్షిని పూర్తిగా భహిష్కరణ చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ ప్రజలకి విజ్ఞప్తి చేశారు.

## అర లీటర్ మంచినీళ్లు రూ.5,499 ఖర్చుపెట్టి తాగే జగన్ పేదవాడా?



దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల కంటే ఏపీ సీఎం జగన్ అత్యంత ధనవంతుడిగా నిలిచారని, అలాంటి వ్యక్తి తనకు తాను ఓ పేదవాడనని చెప్పుకున్నంత మాత్రనా నిజాలు దాగవని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర వ్యాఖ్యానించారు. విజయవాడలోని జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2004లో రాజశేఖర్ రెడ్డి సీఎం అయినప్పుడు జగన్ ఆస్తి ఎంతో కోటి 74 లక్షలు ఉంటే 2009లో ఎన్నికల అఫిడవిట్‌లో 77 కోట్ల 39 లక్షలకు ఎలా చేరిందని, 2011లో ఎన్నికల అఫిడవిట్‌లో రూ.445 కోట్లకు ఎలా పెరిగింది? 2019 ఎన్నికల అఫిడవిట్ లో జగన్ తన ఆస్తి రూ. 510.38 కోట్లగా చూపించారనే విషయాన్ని ఏడీఆర్ రిపోర్టు (అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రీఫామ్స్ సంస్థ)లో పేర్కొనడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఇవాళ సీఎం జగన్ రెడ్డి తాగే వాటర్ బాటిల్ కంపెనీ 'అవా' ఆ బాటిల్ ధర రూ.5.499 అని, జగన్ వాడే చెప్పుల ధర 1,34,800, జగన్ వాడే పెన్ను ఖరీదు లక్ష రూపాయలు ఇలా ప్రజల సొమ్ముతో అధికార దర్పం ప్రదర్శిస్తూ నీ హంగు, ఆర్భాటాల కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం విశ్వసనీయత అంటారా జగన్ రెడ్డి! అని సుచిత్ర నిలదీశారు. వాస్తవాలు రాసే మీడియా నీకు ఎల్లో మీడియాగా కన్పిస్తోందా? సాక్షి పేపర్ కొనాలని వాలంటీర్లకు ఆదేశించి 3 లక్షల సర్క్యులేషన్ పెంచావా లేదా? నువ్వు సీఎం అయ్యాక సాక్షికి రూ.500 కోట్ల ప్రకటనలు ఎందుకు ఇచ్చావ్ అని ప్రశ్నించారు.

## ఘనంగా నెట్టెం రఘురాం జన్మదిన వేడుకలు



మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం జన్మదిన వేడుకలు ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కాకు మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో విజయవాడలో ఘనంగా నిర్వహించారు. కాకు మల్లికార్జున యాదవ్ కేక్ కట్ చేసి కార్యకర్తల కు, నాయకులకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెట్టెం రఘురాం కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉండే వ్యక్తి అని, హుందాతనమైన రాజకీయం చేసే వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నగర సాధికారికగా కన్వీనర్ మరుపిల్ల తిరుమలేష్, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి, రాష్ట్ర బీసీ గౌడ సాధికారిక కార్యదర్శి బొల్లా వెంకటేశ్వరరావు గౌడ్, ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



> కొందరు లూటీ చేసిన అవినీతి సంపద ద్వారా వచ్చే ఎన్నికల్లో పెద్ద ఎత్తున నగదు పంపిణీ చేసి లబ్ధిపొందాలని కుట్రలు పన్నారు. రూ.2 వేల నోటు రద్దుతో ఆ కుట్రలు పన్నుతున్న వారి పగటి కలలకు ఫుల్‌స్టాప్ పడుతుంది.
>
> – గద్దె రామమోహన్, శాసనసభ్యులు

## బందరుకు సమస్యల బాక్సులు



ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పెడన, పెనమలూరు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను తెలియజేస్తూ నింపిన ఫార్మ్‌ను శనివారం వాహనంలో మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ ఆఫీసుకు తరలించారు. పెనమలూరు నియోజకవర్గ ఇంచార్జ్ బోడె ప్రసాద్, పామర్రు నియోజవర్గ ఇంచార్జ్ వర్ల కుమార్, మండలి వెంకట్రామ్‌రాజా, కొనకళ్ళ నారాయణరావుకి అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 1.80 లక్షల గడపలకు చేరుకొని, సమస్యలను సేకరించారన్నారు. ఈ కార్యక్రమంలో పంచ పర్వాల కాశీ విశ్వనాథం, మరకని పరబ్రహ్మం గారు,గోపు సత్యనారాయణ, లంకే శేషగిరి గారు, ఇలియాస్ పాషా, కుంచె నాని, బత్తిన దాసు, శొంఠి శివరామకృష్ణ, సూరుముల్లా రవీంద్ర, లింగిశెట్టి నీరజ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎడాపెడా కరెంటు కోతలు



రాష్ట్రంలో కరెంటు కోతలు విపరీతంగా పెరిగాయని వట్టిచెరుకూరు టిడిపి శ్రేణులు అన్నారు. శనివారం వట్టిచెరుకూరులో పెరిగిన విద్యుత్ చార్జీలు, కరెంటు కోతలపై పార్టీ శ్రేణులు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు నాగిశెట్టి నాగరాజు, జిల్లా సర్పంచ్‌ల ఉపాధక్షులు ధరవేంకటరావు, కాట్రపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు మర్రి సాంబశివరావు, మండల మైనారిటీ అధ్యక్షులు మస్తాన్‌వలి, వట్టిచెరుకూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎదుబాటి శివయ్య, ఎంపీటీసీ భిమినేని కోటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ జాగార్లమూడి రంగారావు, కోర్నెపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు అమావాస్య సీతరామరాజు మరియు పార్టీ సీనియర్ నాయకులు బెట్టి సుబ్బారావు, కొత్తపల్లి నాగేశ్వరావు, వట్టిచెరుకూరు గ్రామ సర్పంచ్ విజయకుమార్ మరియు ఉప సర్పంచ్ సత్యనారాయణ, అరుణరావు పాల్గొన్నారు.

## జీ+3 ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన ఘనత చంద్రబాబుదే



నందిగామ పట్టణం కాకానినగర్‌లోని మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తన కార్యాలయంలో శనివారం ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ గత రాత్రి స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, చంద్రబాబుని విమర్శించే స్థాయి కానీ అర్హత కానీ మీకు లేదు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సామాన్యుడు సైతం కార్పొరేట్ స్థాయిలో నివసించాలని అత్యున్నత ప్రమాణాలతో జి ప్లస్ త్రీ ఇళ్ల నిర్మాణం చేపట్టిన ఘనత నారా చంద్రబాబునాయుడుది. వైసీపి పార్టీ అధికారంలోకి రాగానే కేవలం కక్షపూరితంగా ఆ ఇళ్లను లబ్ధిదారులకు అందజేయకుండా శిథిలావస్థకు చేర్చి ఈనాడు ఆ ప్రాంతంలో పాములు, కీటకాలు నివసిస్తున్నాయి. గతంలో ఎస్సీలకు 50 వేల రూపాయలు అదనంగా ఇచ్చి ఇళ్ళ నిర్మాణం చేసి ఇచ్చేవాళ్లం అన్నారు. వైసీపీ పార్టీ ఇచ్చిన సెంటు పట్టా స్థలాలలో సామాన్యుడు సైతం నివసించే ధైర్యం లేక చంద్రబాబు నాయుడు వస్తే బాగుంటుందని ఆశిస్తున్నారు.

# కోతల్లేని కరెంటును ఇవ్వాలని నిరసన



కోతల్లేని కరెంటును ఇవ్వాలి.. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలంటూ మాజీ మంత్రి దేవినేని ఉమ నిరసనకు దిగారు. సాక్షి దినపత్రికలో ప్రచురితమైన 'కోతల్లేని కరెంటు రాష్ట్రంలో ఇదివరికెన్నడు లేనంతగా పెరిగిన వినియోగం' కాపీ ప్రతులను మాజీ మంత్రి దేవినేని, పార్టీ శ్రేణులు చింపివేశారు. ఈ సందర్భంగా దేవినేని ఉమ మాట్లాడుతూ.. జగన్ రెడ్డి లూటీ, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారాలు మోపారన్నారు. క్విడ్ ప్రోకోలకు ప్రభుత్వ విద్యుత్ సంస్థల్లో వాటి సామర్థ్యం మేరకు ఎందుకు విద్యుత్ ఉత్పత్తి చేయడంలేదని దేవినేని ఉమ ప్రశ్నించారు. "అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ షిర్డీ సాయి ఎలక్ట్రికల్ వద్ద రూ.60వేలు ధర ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు రూ.1.30 లక్షలకు ఎందుకు కొంటున్నారు? నాసిరకం పరికరాల వల్లే థర్మల్ ప్లాంట్లలో విద్యుత్ బ్రేక్ డౌన్లు - సాంకేతిక లోపంగా కలరింగ్ ఇస్తున్నారు. కూకట్‌పల్లిలో 11 ఎకరాలు హిందుజా నుంచి కొట్టేసి క్విడ్ ప్రోకోగా వారికి 2,800 కోట్లు ఇస్తున్నారు. స్మార్ట్ మీటర్లలో రూ.18 వేలు విలువ గల దాన్ని రూ.30 వేలకు కొనుగోలు చూస్తూ ఖర్చు చేయబోయే రూ.31 వేల కోట్లలో రూ.12 వేల కోట్లు కమీషన్ కొట్టేస్తున్నారు. ఈ భారాలు విద్యుత్ వినియోగదారులపై వేస్తున్నారు. 73 ఏళ్ల రాష్ట్ర చరిత్రలో 20 మంది ముఖ్యమంత్రులు 7 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే.. టీడీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కరే 15 వేల మెగావాట్లు ఉత్పత్తి చేశారు. దేశంలోనే మొదటిగా, ఆసియాలోనే అతిపెద్ద అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్లాంట్‌ను చంద్రబాబు కర్నూలులో స్థాపించారు. ఏపీ చరిత్రలో లోటును అధికమించి కోతలు లేని 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. జగన్ చేతిలో చంద్రన్న పెట్టిన విద్యుత్ ప్లాంట్లను సక్రమంగా నడుపుకుంటే ఈ సంక్షోభం ఉండేది కాదు" అని పేర్కొన్నారు.

# పెద్ద నోట్ల రద్దు దేశ ప్రగతికి నాంది

రూ.2 వేల నోట్ల చలామని ఉపసంహరించుకోవాలని, వాటి వాడకాన్ని రద్దు చేయాలని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకున్న నిర్ణయం మంచిదని, పెద్ద నోట్ల రద్దు దేశ ప్రగతికి నాంది పలుకుతుందని శాసనసభ్యులు గద్దె రామమోహన్ తెలిపారు. శనివారం నాడు గద్దె రామమోహన్ మీడియా వారితో మాట్లాడుతూ దేశంలో పెద్ద నోట్లు రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సుదీర్ఘ కాలం నుంచి డిమాండ్ చేస్తూ వస్తున్నారని, ఆయన కోరిక ఇప్పటికి నెరవేరిందని తెలిపారు. 2014లో ముఖ్యమంత్రి కాకముందు నుండి కూడా అప్పట్లో పెద్ద నోట్లుగా రూ.500, 1000 రూపాయల నోటు రద్దు చేయాలని డిమాండ్ చేసిన విషయాన్ని, తదుపరి 2016 ఆ నోట్లను ఆర్.బి.ఐ రద్దు చేసిన విషయాన్ని గద్దె రామామోహన్ ఈ సందర్భంగా తెలియజేశారు. పాత నోట్ల రద్దు తదుపరి రూ.2 వేల నోటును తీసుకురావడాన్ని కూడా చంద్రబాబు నాయుడు వ్యతిరేకించారని, దీనిపై రూ.2 వేల నోటును రద్దు చేయాలని చంద్రబాబు నాయుడు అనేక వేదికలపై డిమాండ్ చేయడం జరిగిందని, రూ. 2 వేల నోటు రద్దు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ తరుపున తాము స్వాగతిస్తున్నామన్నారు. నల్లధనం దాచుకునేవారికి రూ.2 వేల నోటు అనువుగా ఉంటుందని, పెద్ద నోట్ల వల్ల అవినీతి పెరిగిపోతుందన్నారు. నోట్లు రద్దు తర్వాత డిజిటల్ కరెన్సీ వినియోగాన్ని పెంచేందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చేందుకు మోడీ ప్రభుత్వం ఒక కమిటీని కూడా నియమించిందని, దాంట్లో చంద్రబాబు నాయుడు కూడా పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. పెద్ద నోట్లు నిలిపివేత వల్ల మంచి ఆర్థిక వ్యవస్థకు నాంది పలకడంతో పాటు ప్రజల మేలు కోసం చిత్తశుద్ధితో పనిచేసే నిజాయితీపరులు ప్రయత్నాలకు బలం చేకూరుతుందన్నారు.

## అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోచుకుటున్నారు

నరసరావుపేట మండలంలోని కొత్తపాలెం, పెద్దతురకపాలెం, ములకలూరు గ్రామాల్లో శనివారం "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చదలవాడ మాట్లాడుతూ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని సహజ వనరులను దోచుకునే దోపిడీ రెడ్డిగా తయారయ్యారని చదలవాడ ఆరోపించారు. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నిద్రలేచినప్పటి నుంచి పడుకునే వరకు సహజ వనరులను ఎలా దోచుకోవాలి, దోచుకున్నవి ఎలా దాచుకోవాలని ప్రణాళిక ప్రకారం అనుచరులను ప్రోత్సహిస్తారని మండిపడ్డారు. శ్రీనివాసరెడ్డి కనుసనల్లో ములకలూరు చెరువు మట్టిని తరలించి కోట్లు దండుకున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వెంచర్ల మాటున వంచన చేసి ప్రభుత్వ భూమిని కాజేసి ప్లాట్లు వేసి పేదలకు అమ్మి కోట్లు దోచుకున్నారన్నారు. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి తెలిసినవి రెండేనని అందిన కాడ దోచుకోవడం ఎవరికి అందకుండా అక్రమంగా సంపాదించిన సంపాదనను దాచుకోవడమేనని చదలవాడ అరవింద బాబు ఎద్దేవ చేశారు.

## జగన్ దిష్టిబొమ్మ దహనం



సెంటు స్థలాల పేరుతో వేలాది మంది పేదలను జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తూ నట్టేట ముంచుతున్నారని చేబ్రోలు తెలుగుదేశం పార్టీ శ్రేణులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పేదలకు కనీసం మూడు సెంట్లు ఇవ్వాలన్నదే తెలుగుదేశం విధానం. జగన్ కు మాత్రం వందలాది ఎకరాల్లో ప్యాలెస్లు కావాలి, పేదలకు మాత్రం మూడు సెంట్లు స్థలం కూడా ఇంటికి ఇవ్వరా?... సెంటు స్థలంలో ఇల్లు ఎలా నిర్మించుకుంటారు, అది కాకుండా హక్కులు లేని సెంటు స్థలాలు ఇచ్చి పేదలను నిట్ట నిలువునా మోసం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు వైకాపా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే... ప్రశ్నించినందుకు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. దీనిని నిరసిస్తూ ఈరోజు చేబ్రోలు గాంధీ బొమ్మ సెంటర్లో పేదల ద్రోహి అయిన జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. చేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



> రాష్ట్రంలో దశల వారిగా మద్యనిషేధం చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు చేసి ఇప్పుడు నకిలీ మద్యం ద్వారా ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న దుర్మార్గపు ముఖ్యమంత్రి జగన్
>
> – ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ మంత్రి

## దశ లేని దిశా చట్టాన్ని తీసుకొచ్చి విచ్చలవిడిగా వదిలేశారు: అబ్దుల్ అజీజ్



నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా సేకరించిన ఇదేం ఖర్మ ఫామ్స్‌ను మీడియా ముందు ప్రదర్శించి వాటిని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి పంపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న కష్టాలు, వారికున్న సమస్యలు తెలుసుకోవటమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. విడతల వారీగా మద్యపాన నిషేధాన్ని చేపడతానని చెప్పి, మాట తప్పి వ్యారస్తులు పారిశ్రామిక వేత్తల పన్నులతో నడపాల్సిన రాష్ట్రాన్ని నేడు మహిళల తాళిబొట్లు పై నడపడం దుర్మార్గమని అబ్దుల్ అజీజ్ ఆరోపించారు. ఇప్పటికి ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి కరెంట్ కోతలు విధిస్తూ కోతలు లేని కరెంటు అన్ని సాక్షిలో ఆర్టికల్ రాయటం దుర్మార్గమని ఆంధ్ర రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని రోడ్లపై, సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి ఇంటి వద్దనే మానభంగాలు జరుగుతున్నాయని అన్నారు. గతంలో అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు శిక్షలు పరిష్కారాలు వెంటనే ఉండేవని, కానీ ఇప్పుడు దశ లేని దిశా చట్టాన్ని తీసుకొని వచ్చి విచ్చలవిడిగా వదిలేశారని వ్యాఖ్యానించారు.

## టిడిపి అధికారంలోకి రాగానే టిడ్కో ఇళ్ళను ఉచితంగా అందిస్తాం: పాశం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అధికారంలోకి రాగానే టిడ్కో ఇళ్ళను పూర్తిగా ఉచితంగా అందిస్తామని మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ తెలిపారు. పార్టీ కార్యాలయం నందు మీడియాతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం హయంలో మా నాయకుడు చంద్రబాబు పేదలకోసం పట్టణ ప్రాంతాలలో టిడ్కో ఇళ్ళను నిర్మించారు. గూడూరు పట్టణం నందు దాదాపు 5103 ఇళ్ళను గాంధీనగర్ నందు అపార్ట్ మెంట్ రూపంలో నిర్మించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ ప్రభుత్వం ఆ ఇళ్ళను పేదలకు అందించకుండ కాలయాపన చేస్తుంస్తోందన్నారు. అలాగే ప్రధాన



మంత్రి 2 వేల రుపాయుల నోట్‌లను రద్దు చేయడం చాల శుభపరిణామం. దేశంలో ఉన్న దోపిడీ దారులు అడ్డగోలుగా సంపాదించి దాచిపెట్టుకుని ఉన్నారు. ఈ సంపదను వెనక్కు తీసుకురావడానికి మోడీ తీసుకున్న నిర్ణయంను మేము స్వాగతిస్తున్నామన్నారు.

## ఇదేం ఖర్మ ప్రజాభిప్రాయ సేకరణ పత్రాలను జిల్లా కార్యాలయానికి అందజేసిన ప్రత్తిపాటి

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ చేసిన పత్రాలను, ప్రత్తిపాటి స్వగృహం నుండి, "ఇదేం ఖర్మ" ప్రజాభిప్రాయ పత్రాలను, మాజీ మంత్రివర్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు జెండా ఊపి జిల్లా కార్యాలయానికి పంపించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు, రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో నిర్వహించిన "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులు ప్రజలను ప్రత్యక్షంగా కలవడం జరిగిందని, చిలకలూరిపేట నియోజక వర్గంలో, ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ విధానాలు వంటి పలు అంశాలపై ప్రజలను వ్యక్తిగతంగా అభిప్రాయాన్ని స్వీకరించడం జరిగింది. ఈ నాలుగేళ్లలో పెంచిన నిత్యావసర ధరలు, చెత్తపన్ను, కరెంటు బిల్లులు, వంటగ్యాస్, ధరలు చూసి మహిళలు జగన్‌ని తిట్టుకోని రోజు లేదన్నారు. రాష్ట్రంలో దశల వారిగా మద్యనిషేధం చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు చేసి ఇప్పుడు నకిలీ మద్యం ద్వారా ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న దుర్మార్గపు ముఖ్యమంత్రి జగన్ అని మండిపడ్డారు. ఇంతటి



అసమర్థ పాలన అందిస్తాడని అవగాహన లేక పొరపాటుగా, గత ఎన్నికలలో వైసీపీ కి ఓట్లు వేశామని అటువంటి తప్పు మరోమారు చేయబోమని. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పలువురు ప్రస్తావించరని. జగన్ అనే ఒక వ్యక్తి ఎన్ని మోసాలు కైనా తెగ బడతాడని ప్రజలు అర్థం చేసుకున్నారని. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో వచ్చిన అపూర్వ స్పందనే జగన్ ప్రభుత్వంపై ప్రజలకు ఎంతటి వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. నాలుగేళ్లలో పెంచిన నిత్యావసర ధరలు, చెత్తపన్ను, కరెంటు బిల్లులు, వంటగ్యాస్, ధరలు చూసి మహిళలు జగన్ మోహన్ రెడ్డిని తిట్టుకోని రోజు లేదన్నారు.రాష్ట్రంలో దశల వారిగా మద్యనిషేధం చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు చేసి ఇప్పుడు నకిలీ మద్యం ద్వారా ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని మండిపడ్డారు.

నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 105వ రోజున నంద్యాల జిల్లా బనగానిపల్లె నియోజకవర్గం కైప గ్రామానికి చేరువలో విడిది కేంద్రం నందు లోకేష్‌తో సమావేశమైన ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు.



## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



జూనియర్ ఎన్టీఆర్ 40వ జన్మదినం సందర్భంగా కావలి రూరల్ మండలం, ఆముదాలదిన్నె గ్రామ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుచే భారీ కేక్‌ను కట్ చేసి అభిమానులు ఎన్టీఆర్‌కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పాల వెంకట్రావు, అరగల రాములు, మంచాల ప్రసాద్, ఉప్పాల మాలకొండయ్య, నారాయణ, అష్మద్, రఫీ, దినేష్, తిరుపతి స్వామి, మస్తాన్, పెమబాపల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




జనసీ చారిటబుల్ ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త సహకారంతో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో గత నెలలో జరిగిన మెగా ఉచిత నేత్రవైద్య శిబిరంలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచిత కంటి వైద్య పరీక్షలు చేసి కళ్ళద్దాలు పంపిణీ చేశారు.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ముగింపు



రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం దిగ్విజయంగా ముగిసిన నేపథ్యంలో మార్కాపురం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తెలుగుదేశం నాయకులు తిరిగి చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ పత్రాలను విలేకరుల సమావేశంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ పాలనలో నిత్యవసర వస్తువులు, ఇసుక సిమెంట్, కరెంట్ తదితర చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరిచారని ఎప్పుడు ఎన్నికలు వస్తాయా ఈ వైసీపీ ప్రభుత్వాన్ని ఎప్పుడు ఇంటికి పంపుదామన్నారు.



కావలి రూరల్ మండలం, ఆముదాలదిన్నె గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పాల మాలకొండయ్య, నారాయణ, అష్మద్, రఫీ, దినేష్, తిరుపతి స్వామి ఆధ్వర్యంలో ఆముదాలదిన్నె సెంటర్ నందు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరై ప్రారంభించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

జగన్ ప్రభుత్వం ఇప్పటివరకు 7 సార్లు ప్రజలపై విద్యుత్ చార్జీలు పెంచి, ప్రజలపై పెనుభారం మోపారు. అనధికార విద్యుత్ కోతలను ఆపి, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

– పరిటాల సునీత, మాజీ మంత్రి



## పిల్లలను క్రీడలకు దూరం చేసిన ఘనత ప్రకాష్ రెడ్డిదే: పరిటాల



వెనుకబడిన ప్రాంతమైన శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండల కేంద్రంలో మేము సుమారు 2.20 కోట్ల రూపాయలతో విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో, పరిటాల రవీంద్ర గ్రీన్ ఫీల్డ్ స్టేడియం, ఇండోర్ స్టేడియం, జిమ్, పెవిలియన్, కాంపౌండ్ నిర్మిస్తే వైసిపి ప్రభుత్వం దానిని నాశనం చేసిందని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్ ఫీల్డ్ స్టేడియం నుంచి ఆమె సెల్ఫీ ఛాలెంజ్ ద్వారా ఎమ్మెల్యేకు ప్రశ్నల వర్షం కురిపించారు. రామగిరి ప్రాంతంలో విద్యార్థుల కోసం ఎలాంటి క్రీడా మైదానాలు లేని పరిస్థితుల్లో ఎంతోమంది ఇబ్బంది పడేవారు. క్రీడల్లో రాణించే వారు ఉన్నా అందుకు తగిన విధంగా సదుపాయాలు లేకుండా పోయాయి. దీనిని గమనించిన మాజీ మంత్రి పరిటాల సునీత అప్పట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో సుమారు 2.20కోట్ల రూపాయలతో రామగిరిలో పరిటాల రవీంద్ర గ్రీన్ ఫీల్డ్ స్టేడియంను నిర్మించారు. టిడిపి ప్రభుత్వం హయాంలో అప్పటి కార్మిక క్రీడల శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఈ స్టేడియంను ప్రారంభించారు. ప్రభుత్వంతో పట్టు పట్టి ఈ ప్రాంతానికి అప్పటి మంత్రి పరిటాల సునీత స్టేడియంను తీసుకొచ్చారని అచ్చెన్నాయుడు అన్నారు. ప్రారంభ సమయంలో ఇక్కడ ఎంతో మంది క్రీడాకారులు శిక్షణ పొందుతూ ఆటలు ఆడేవారు. జిమ్ కూడా బాగా ఉపయోగపడేది. అయితే వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది పూర్తిగా నిరుపయోగంగా మార్చేశారు. జిమ్ పరికరాల్లో కొన్నింటిని దొంగలు ఎత్తుకెళ్లారు. మరికొన్ని నిరుపయోగంగా మారిపోయాయి. అలాగే ఇండోర్ స్టేడియం ఎందుకు పనికిరాకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చెందారు. మరోవైపు క్రీడాకారుల కోసం నిర్మించిన గదులను ప్రభుత్వాధికారులకు అప్పనంగా ఇచ్చేశారు. ఇక్కడ ప్రస్తుతం ముగ్గురు అధికారులు దర్జాగా నివాసం ఉంటున్నారు. కెనరా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ జ్యోతి రెడ్డి, సచివాలయంలో వెటర్నరీ విభాగానికి చెందిన మమత, కస్తూరిబా పిఈటిగా ఉన్న సుమతి ఇక్కడ అనధికారికంగా నివాసం ఉంటున్నారు. మరో బాధాకరమైన విషయం ఏంటంటే ఇక్కడ ఎవరైనా పిల్లలు ఆటలాడేటప్పుడు బాల్ వీరుంటున్న గదుల వైపుకు వస్తే మీరు ఇక్కడ ఆడేందుకు వీళ్ళలేదని మందలించి పంపేస్తాయికి వెళ్ళింది. అసలు ఈ స్టేడియం ఎవరికోసం నిర్మించారు దాని ఉద్దేశం ఏంటి అనే విషయాలను పూర్తిగా విస్మరించారు. కోట్ల రూపాయలు వెచ్చించి స్టేడియం నిర్మిస్తే ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి దీనిని పూర్తిగా నిరుపయోగంగా మార్చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ స్టేడియం క్రీడాకారులకు శాపంగానూ దొంగలకు, అధికారులకు వరంగా మారిపోయినట్టు ఉందని విమర్శించారు.

## పీలేరు గడ్డ భూ ఆక్రమణల అడ్డా: నల్లారి



అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో భూఆక్రమణలకు అడ్డుఅదుపు లేకుండా పోతుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారికిషోర్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. నేడు పీలేరుకు చెందిన వైకాపా నాయకులు నూనె విత్తుల కర్మాగారం ప్రహరీగోడ పగులగొట్టి భూ అక్రమాలకు పాల్పడి అంతస్తులపై అంతస్తులు కడుతున్నారని అన్నారు. అదే విధంగా నూనెవిత్తుల కర్మాగారం ఎదురుగా ఎర్రగుంట్లపల్లి పంచాయతీ సర్వే నెంబర్ 784లో 97సెంట్లు కబ్జాకు గురైనట్లు తెలిపారు. గతంలో భూఅక్రమాలపై కమిటీలు వేసిసర్వేలు చేసి అక్రమాలకు గురైనట్లు అప్పటి సబ్ కలెక్టర్ నివేదిక అందజేసిన చర్యలు మాత్రం శూన్యం అన్నారు. అర్హులైన పేదలకు మాత్రం గుట్టలు, బండలు, కొండల్లో చాలీచాలని జాగా కేటాయించారు. అధికారుల నిర్లక్ష్యం పేదలకు అన్యాయం జరుగుతుందని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్నీ కక్కిస్తామని హెచ్చరించారు.

## మీడియా ప్రతినిధులపై దాడి అమానుషం: మన్నూర్ అక్బర్



కడప ఎంపి అవినాష్ రెడ్డి బాగోతాన్ని కవర్ చేస్తున్న ఎబిఎన్, హెచ్ఎంటివి ప్రతినిధులపై వైసీపీ నాయకులు, రౌడీలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపి జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ తెలిపారు. ఈ సందర్భంగా మన్నూర్ అక్బర్ కడప విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన కాడువుపాత్రం కోసం ఉద్యోగ నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధిలపై దాడి చేసిన వైసీపీ రౌడీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు భద్రత కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా స్వామ్యాన్ని, పత్రికా స్వేచ్ఛను హరిస్తూనే ఉన్నారన్నారు. దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయడంతోపాటు తక్షణమే వారిని అరెస్ట్ చేయాలి.

## విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారాలు మోపారు: తిప్పేస్వామి



సాక్షి దినపత్రికలో వచ్చిన "కోతలు లెని కరెంట్" అంటూ వచ్చిన తప్పుడు వార్తాపై పత్రిక ముఖంగా ఖండింస్తు సాక్షి దినపత్రికను చింపివేసిన టీడీపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మడకశిర ఇంచార్జ్ మాజి ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఈ సందర్భంగా పత్రిక ముఖంగా జగన్‌కి సూటిగా ప్రశ్నించారు.
క్విడ్ ప్రోకోలకు ప్రభుత్వ విద్యుత్ సంస్థల్లో వాటి సామర్థ్యం మేరకు ఎందుకు విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదు? జగన్ బినామీ ప్రయివేట్ విద్యుత్ సంస్థల వద్ద కమీషన్లకు అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు ఎందుకు చేస్తున్నారని. కమిషన్ల కోసం కృత్రిమ కోట సృష్టిస్తూ బహిరంగ మార్కెట్లో అధిక ధరకు రూ.12వేల కోట్లకు పైగా ఖర్చు ఎందుకు చేశారని ప్రశ్నించారు. అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ శిరిడి సాయి ఎలక్ట్రికల్ వద్ద రూ.60 వేల ధర ఉన్న ట్రాన్స్ఫార్మర్ రూ. 1.30 లక్షలకు ఎందుకు కొంటున్నారని, సెకి ఒప్పందం ద్వారా రూ.20 వేల కోట్లు భారం విద్యుత్ వినియోగదారులపై వేస్తున్నారని, విద్యుత్ ఛార్జీలు, అప్పులు బాదుడు రూ.57,188 కోట్లు భారాలు మోపారు తిప్పేస్వామి ప్రశ్నించారు.

## తిరుపతిలో ఎన్టీఆర్ శతదినోత్సవ వేడుకలు




తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు వాడి వేడి దిశ దిశల చాటి చెప్పిన తెలుగుదేశం ముద్దుబిడ్డ ఎన్టీఆర్ 100వ రోజు శతదినోత్సవం సందర్భంగా తిరుపతి నియోజకవర్గం లో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ అధ్యక్షతన మంగళం రోడ్ తిమ్మనాయుడు పాళ్యం వద్ద ఎన్టీఆర్ విగ్రహం పునః ప్రతిష్ఠాపన అనంతరం బయలుదేరి తిరుపతి ఓల్డ్ తిరుచానూర్ రోడ్ ఓల్డ్ వేంకటేశ్వర థియేటర్‌లో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ శాసన మండలి అధ్యక్షులు షరీఫ్, మాజీ పార్లమెంట్ సభ్యులు నిమ్మల కృష్ణప్ప, పార్లమెంట్ పరిశీలకులు మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, మాజీ మంత్రి పరసా వెంకటరత్నం, నియోజకవర్గ ఇన్చార్జీలు ఎం.సుగుణమ్మ, నెలవెల సుబ్రహ్మణ్యం, కురుగుండ్ల రామకృష్ణ, పాశం.సునీల్ కుమార్, బొజ్జల సుధీర్ రెడ్డి, హెలీన్ హేమలత, మాజీ ఎమ్మెల్యేలు ప్రత్యేక, విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేశాం: పార్థసారథి



శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఇంచార్జీ బికె పార్థసారథి మీడియా సమావేశంలో మాట్లాడుతూ "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమము దిగ్విజయముగా పూర్తి చేసామని తెలియజేశారు. "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమములో భాగంగా పెనుకొండ నియోజకవర్గములో ప్రతి గ్రామానికి వెళ్ళి ప్రజలు ఏపి సమస్యలతో బాధపడుతున్నారో ఒక ప్రశ్నా పత్రము నింపి, వారు 92612 92612 చరవాణికి ప్రజలు మిస్డ్ కాల్ చేసారు.

## అధికార పార్టీ కోతలు మోతలేనా: భూపేష్ రెడ్డి



అధికార పార్టీ వైసిపి కరెంటు కోతలు చార్జీల మోతలేనా అని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో భూపేష్ రెడ్డి మాట్లాడుతూ థర్మల్ పవర్ స్టేషన్లలో సామర్థ్యానికి తగ్గట్టుగా విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదన్నారు. సోలార్ విండ్ పవర్ లను పూర్తిగా పడకేశారు. ప్లాంట్లు బ్రేక్ డౌన్ కి కారణాలు అనేకం ఉన్నాయన్నారు. సమ్మర్ సీజన్ లో సాంకేతిక కారణాలు చెప్పడం జగన్ చేతగాని తనానికి నిదర్శనమన్నారు. నాసిరకం పరికరాల వల్లే థర్మల్ ప్లాంట్లలో విద్యుత్ బ్రేక్ డౌన్లు, సాంకేతిక లోపాలు అధికంగా ఉన్నాయని వెంటనే సవరించి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని భూపేష్ ఆరోపించారు.



కల్లూరు అర్బన్ పరిధిలో ఉన్న 19వ వార్డులో కార్పొరేషన్‌కి సంబంధించిన పార్క్ స్థలాన్ని ఆక్రమించిన ఖబ్జా దారులు, విషయం తెలుసుకుని స్థానికులు మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి దృష్టికి తెలియజేశారు. అనంతరం ఆమె పార్కు స్థలాన్ని సందర్శించి ఈ విషయాన్ని కలెక్టర్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్తానని కాలనీ వాసులకి భరోసా ఇచ్చారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



తారక్ పుట్టినరోజు శుభాకాంక్షలు. మీ రాబోయే సినిమాలకు ఆల్ ది వెరీ బెస్ట్ మరియు దేవుడు మీకు మంచి ఆరోగ్యం మరియు సమృద్ధిని ఇవ్వాలని కోరుకుంటున్నాను.

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న ముఖ్యమంత్రి జగన్



పత్రికా స్వేచ్ఛను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హరిస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. శనివారం పెనుకొండ పట్టణంలోని సవితమ్మ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ అవినాష్‌రెడ్డి ఎంపీనా లేక వీధిరౌడీనా అని ప్రశ్నించారు.

వాస్తవాలను వెలికి తీసి, నిజాలను నిర్భయంగా ప్రసారం చేస్తున్న మీడియా ప్రతినిధులపై అవినాష్‌రెడ్డి రౌడీలు దాడి చేయడం దుర్మార్గం అన్నారు. దాడికి తెగబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీబీఐ విచారణకు హాజరు కాకుండా కుంటి సాకులు చెప్పి పారిపోతున్న అవినాష్ రెడ్డి బాగోతాన్ని కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై వైసీపీ గూండాల దాడి చేయడం దారుణం అని , దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు త్రివేంద్ర నాయుడు, మావుటూరు గోపాల్ , ఐ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మంజునాథ్, మాజీ ఎంపీటీసీ ముద్దన్న, చిన్నపోతన్న, నాగేంద్రప్ప, వీరచిన్న నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో విశిష్ట సేవలకు సన్మానం




తెలుగుదేశం పార్టీలో దశాబ్దాల కాలం పాటు విశేష సేవలందిస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన నాయుడుపేట పట్టణానికి చెందిన మాజీ నుడా డైరెక్టర్ గూడూరు రఘునాథ రెడ్డిని, దొరవారిసత్రం మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలుగా విశేష సేవలందించి, రాజకీయంగా మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేసిన తనయాలి గ్రామానికి చెందిన సంచి రమణమ్మల సేవలను తిరుపతిలో జరిగిన మినీ మహానాడులో స్మరించుకున్నారు. వీరి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా వీరి కుమారులు గూడూరు సుధీర్ రెడ్డి, సంచి విజయ్ కుమార్ లను సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నరసింహయాదవ్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు ఘనంగా సన్మానించారు. ఎన్టీఆర్ చిత్రం ఉన్న జ్ఞాపికలను అందించారు.

## మహానాడు ను విజయవంతం చేయండి: డా.చప్పిడి



కాకినాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి ముగింపు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త మన రాష్ట్రానికి పట్టిన కర్మను ప్రజలకు ఇంటింటికి తిరిగి వివరించడం జరిగిందని, ప్రజలలో తెలుగుదేశం పట్ల విశ్వాసాన్ని పెంచడంలో తెలుగుదేశం కార్యకర్తలు చాలా బాగా కృషి చేశారన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పనిచేసే తెలుగుదేశం విజయానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈనెల 22వ తేదీన కాకినాడ తెలుగుదేశం కార్యాలయంలో నిర్వహించే మినీ మహానాడును, అలాగే ఈనెల 27 28వ తేదీల్లో జరిగే మహానాడు కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త పాల్గొని మహానాడును విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి ఏసుదాసు, పెంకే శ్రీనివాస్ బాబా, కరప మండలం తెదేపా అధ్యక్షులు దేవు వెంకన్న, కాకినాడ రూరల్ తెదేపా అధ్యక్షులు రాందేవ్ సీతయ్య దొర, కొల్లా బత్తుల అప్పారావు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సమస్య అడిగితే డిప్యూటీ సీఎం స్పందించలేదు: టిడిపి నేత



రైతులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిసాన్ డబ్బులకు లేని జీఎస్టీ రాష్ట్ర ప్రభుత్వాం వేసే రైతు భరోసాకి వర్తిస్తుందా అని గంగాధర నెల్లూరు మండలం , ఎట్టేరి గ్రామానికి చెందిన రైతు కోదండ రెడ్డి డిప్యూటీ సీఎం నారాయణ స్వామిని టిడిపి నేత సూటిగా ప్రశ్నించారు. శనివారం గడపగడప కార్యక్రమంలో భాగంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం నారాయణస్వామితో శనివారం ఆయన మాట్లాడుతూ. రైతు భరోసా నిధులు రావడంలేదని అడిగితే జిఎస్టి అనే సాకును రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## నరసయ్య మృతి టీడీపీకి తీరని లోటు

మంత్రాలయం మండలం సింగరాయనహళ్లి గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు బోయ నరసయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి శనివారం మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ చార్జ్ చావిడి వెంకటేష్, గోపాల్ రెడ్డి, మాధవరం అమర్నాత్ రెడ్డి, ముని, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తా: మాజీ మంత్రి మణికుమారి



ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమానికి టీడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు విజయనగరం జిల్లాలోని ఎస్. కోటలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి మణికుమారి తన కుమార్తెతో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. మణికుమారి చంద్రబాబుతో మాట్లాడుతూ. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గంలో టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని టీడీపీకి గత పూర్వ వైభవాన్ని తీసుకొస్తానని ఆమె స్పష్టం చేశారు. అల్లూరి జిల్లా మన్యం పంచాయతీ గ్రామ స్థాయిల్లో టీడీపీ బలోపేతానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని చంద్రబాబుతో ఆమె చెప్పారు.

## విజయవంతంగా 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్రవ్యాప్తంగా వివరించడానికి ఇదే మీ కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# సిబిఐతో అవినాష్ చెలగాటం

ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వ దర్యాప్తు సంస్థలలో భారతదేశానికి చెందిన నేర పరిశోధన సంస్థ సిబిఐ కి ఎంతో మంచి పేరు ఉంది. ఎన్నో క్లిష్టమైన కేసులను ఛేదించిన సమస్త గా సిబిఐ ప్రఖ్యాతిగాంచింది. ఆటువంటి సంస్థ సీఎం జగన్ సొంత బాబాయి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణలో వెనకడుగు వేస్తుందనడం అక్షర సత్యం. మరీ ముఖ్యంగా ఆ కేసులో వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి సంబంధం ఉందని కచ్చితమైన అతనిని అరెస్టు చేయటంలో మీనమేషాలు లెక్కబెడుతున్నది. అనవసర జాప్యం చేస్తుంద న్న చెడ్డ పేరు తెచ్చుకుంటుందన డంలో ఎటువంటి సందేహం లేదు. వివేక హత్య కేసు అనేక మలుపులు తిరుగుతూ క్రైమ్ మిస్టరీగా మారింది. జరుగుతున్న పరిణామాలను గమనిస్తే అవినాష రెడ్డి సీబిఐతో దో బూచులాడుకుంటున్నారని అనిపిస్తోంది. ఆయన సిబిఐ పట్ల వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే ఆడింది ఆటగా పాడింది పాటగా ఉందన్న వ్యాఖ్యానాలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. అవినాష్ అరెస్టును అడ్డుకుంటున్నది ఎవరూ బహిరంగ రహస్యమే. గతంలో నేరస్థులు ఎంతటి పెద్దవారైనా చెడుగుడు ఆడుకున్న సిబిఐనీ అవినాష్ బంతాట ఆడుకుంటున్నట్లు కనిపిస్తోంది. అన్ని ఆధారాలు దొరికాక కూడా సిబిఐ మీన మేషాలు ఎందుకు లెక్క పెడుతుందో అన్న అనుమానాలు అందరిలో కలుగు తున్నాయి. పులివెందులలో అడుగు పెట్టిన సిబిఐ వాళ్ళు భయభ్రాంతులకు లోన అవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అడిషనల్ ఎస్పి రామ్ సింగ్ అరెస్టు చేయటాని కి లోకల్ పోలీసులు సిద్ధమయ్యారంటే పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. పులివెందులలో సిబిఐ వాళ్ళ కార్లు నడపడానికి డ్రైవర్లు, గదులు శుభ్రం చేయటానికి సిబ్బంది దొరకకుండా అవినాష్ రెడ్డి కట్టడి చేసి సిబిఐ బృందం పులివెందుల రావడానికి జంకె పరిస్థితి కల్పించారు. ప్రజా ప్రతినిధి అయి ఉండి విచారణకు సహకరించవలసిన వ్యక్తి చట్టాలను, వ్యవస్థలను అవమానపరచడం చూస్తుంటే ఇదంతా ఎవరి అండతో చేస్తున్నది పెద్దగా ఊహకందని విషయం ఏమీ కాదు. సమాజ నిర్మాణంలో ఒకటైన మీడియాను వెంటాడి వేధించడం చూసి ప్రజలు ముక్కున వేలుసుకుంటున్నారు. మీడియా వాళ్ళను కొట్టడం వాళ్లు ప్రయాణిస్తున్న వాహనాలు ధ్వంసం చేయటం చూస్తే మనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా అన్న అనుమానం కలుగుతుంది. ఒక రాష్ట్రానికి అధిపతి అయి ఎంతో బిజీగా ఉండే సీఎం ఇక్కడ%శీ% ముఖ్యమైన పనులను సైతం మానుకొని మాటిమాటికి ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి, హొం మంత్రి నీ కలవడం రాష్ట్ర సమస్యల పరిష్కారానికో ,రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదన్న విషయం అందరికీ తెలిసిందే. కేవలం అవినాష్ రెడ్డి ని సిబిఐ అరెస్టు చేయకుండా అడ్డుకోవడానికి సీఎం జగన్ ఢిల్లీ పర్యటనల వెనుక రహస్యమన్నది నిజం. వివేక హత్య కేసులో అవినాష్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేనప్పుడు సి బి ఏ ని స్వేచ్ఛగా పనిచేసుకొనిస్తే అసలు విషయం బయటపడుతుంది. అతని కూడా గౌరవప్రదంగా ఉంటుంది. సిబిఐ దర్యాప్తుఇంకా పూర్తి కాలేదు. అసలు దోషులు ఎవరో తేలలేదు ఈ కేసులో ఇప్పటివరకు జరిగిన దర్యాప్తు తీరును కేంద్రం ప్రభుత్వం సమీక్షించవలసిన అవసరం ఉంది. లేకపోతే అవినాష్ రెడ్డికి కేంద్రం మద్దతు ఉందన్న అపవాదులు మూట కట్టుకోవాల్సి ఉంటుంది.

# అనువైన స్థితి చాలా? అరుదైన స్థితి కావాలా!?



పరిగెత్తి పాలు తాగడం కంటే, నిలబడి నీళ్ళు తాగడం మేలు. సంతృప్తికి మించిన సంపద లేదు. కోర్కెలే కష్టాలకు మూలం. నిదానమే ప్రధానం. ఈ సూక్తులు మన సమాజంలో వినిపిస్తుంటాయి. వీటిని కొన్ని సందర్భాలకు అన్వయించు కోవచ్చు. అయితే అన్ని సందర్భాలకు పనికి రావు. మనం చేపట్టిన పనులు విఫలం అయినప్పుడు ఈ మాటలు ఉపశమనం కలిగిస్తాయి. దీని వల్ల కొందరు ఉన్న స్థితిని అనువైన స్థితిగా భావిస్తారు. ఆశలు, కోర్కెలు చంపుకుని ఉన్న దానితో సుఖంగా బ్రతికితే చాలని భావిస్తారు. దీనినే ఇంగ్లీషులో ' కంఫర్ట్ జోన్ ' అంటారు. అందుకే చాలా మంది ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగాలన్న ప్రయత్నం చేయరు. సమాజంలో తనకంటూ ఒక అరుదైన స్థానం సాధించాలన్న ఆలోచనే ఉండదు. వ్యక్తిత్వ వికాస శిక్షకులు, మానసిక నిపుణులు ఈ దృక్పథాన్ని మార్చి కార్యోన్ముఖులను చేస్తుంటారు. దానికి అనేక ఉపమానాలు, ఉదాహరణలు చెపుతుంటారు. మార్గాలు చూపి విజయ సాధన వైపు నడిపిస్తుంటారు. ఉలి దెబ్బలు తిని రూపు మార్చుకున్న శిల శిల్పంగా మారుతుంది. ఉన్న స్థితిలో ఉంటే రాయిగా మిగిలి పోతుంది. చెక్కే సమయంలో విరిగి పోతే ముఖ ద్వారం వద్ద మెట్టుగా మారవచ్చు. అలాగే గుమగుమలాడే నెయ్యి కావాలంటే పాలు కాచి, తోడు పెట్టి, పెరుగు చేసి చిలకల తప్పదు. పాలను ఉన్న స్థితిలో ఉంచేస్తే పెరుగు, నెయ్యి కనిపించవు. కాబట్టి మనిషి వ్యక్తిగా మారి, శక్తిని పెంచుకుంటే గుర్తింపు వస్తుంది. ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగేందుకు కృషి చేయాలి. ముందు ఉన్న అవకాశాలపై అవగాహన పెంచుకోవాలి. తనకు సరిపోయే లక్ష్యాలను ఎంచుకుని ప్రణాళిక రూపొందించుకోవాలి. కార్యరంగంలోకి దిగి, ఒక్కో అడుగు ముందుకు వేయాలి. చేసే పని పట్ల ఆసక్తి పెంచుకొని, అన్వేషణ ప్రారంభించాలి. సానుకూల దృక్పథంతో అవరోధాలు ఎదుర్కోవాలి. భావ సారూప్యతకల వారితో జత కట్టాలి. స్నేహితులను పెంచుకుని, భయాలను జయించి ముందుకు వెళ్ళాలి. దీనికి తగిన సామర్థ్యాలు, నైపుణ్యాలను పెంచుకోవాలి. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి మూడు దశలు దాటవలసి ఉంటుంది. అనువైన స్థితి ( కంఫర్ట్ జోన్) నుంచి అభివృద్ధి లేదా లక్ష్య సాధన ( స్ట్రెచ్ జోన్) వైపు అడుగు వేవాలి. ఆత్మ విశ్వాసం, పట్టుదలతో పనిచేయాలి. అయితే ఒక్కో సారి కొన్ని కారణాల వల్ల అవరోధాలు అడ్డంకులు ఎదురవుతాయి. మానసిక ఒత్తిడి పెరుగుతుంది. ఈ దశలో కొందరు భయం వల్ల ఆందోళన స్థితి ( పానిక్ జోన్)లోకి వెళ్లి పోతారు. చేసే పనిని మధ్యలో వదిలేసి విఫలమై, కర్మ సిద్ధాంతం చెపుతుంటారు.ఇతరులను, పరిస్థితులను నిందించి ఆత్మ సంతృప్తి పొందుతుంటారు. అయితే ఈ దశలో కారణాలను విశ్లేషించి, పరిస్థితులను సమీక్షించి ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలను అన్వేషించాలి. ఇలాంటి పరిస్తితులలో కొంత ఆలోచించి జాగ్రత్తగా అడుగు వేయవలసి ఉంటుంది. అలాంటప్పుడు నిదానమే ప్రధానం అన్న మాట సరిపోతుంది. ఆందోళనతో తప్పులు చేయకుండా ఆలోచించి అడుకు వేయాలి. ఈ దశ దాటగానే విజయ స్థితి ( సక్సెస్ జోన్) సిద్ధిస్తుంది. ఈ దశలనే నిర్వహణా రంగ నిపుణులు అనవైన స్థితి, భయపడే స్థితి, మెచ్చుకునే స్థితి, అభివృద్ధి స్థితి అని కూడా చెపుతారు. అయితే కొంత మంది తమకు వీలు కాని, సాధ్యపడని లక్ష్యాలు ఎంచుకుని చతికిల పడుతుంటారు. ఆశ, మొహంతో లక్ష్యాలను ఎంచుకునే వారికి కోర్కెలే కష్టాలకు కారణం అన్న మాట సరిపోతుంది.అడుగడుగునా సిద్ధించే చిన్న చిన్న విజయాల పట్ల సంతృప్తి పెంచుకోవడం వల్ల ఉత్సాహం పెంపొందుతుంది. ఇది ఇందనంలా పని చేసి విజయం వైపు అడుగులు వేయిస్తుంది. ఈ సూత్రాలు అన్ని వర్గాలకు వర్తిస్తుంది. కొందరు విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఎంచుకుని చిన్న చిన్న అపజయాలు ఎదురు కాగానే ఒత్తిడికి గురవుతుంటారు. భయం, ఆందోళన పెంచుకుని డిప్రెషన్ బారిన పడుతుంటారు. టీచరు అయిన ఒక వ్యక్తి విద్యార్హతలు పెంచుకుని లెక్చరర్, ప్రొఫెసర్ కావచ్చు. అయితే ఉన్న స్థితినే అనువైన స్థితిగా భావించి టీచరు లేదా ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ చేస్తుంటారు. అలాగే చాలా మంది తాము చేసే వృత్తి, ఉద్యోగం, వ్యాపారంలో ఎదుగు బొదుగు లేకుండా జీవితం సాగిస్తుంటారు. రాజకీయాలలో కూడా చాలా మంది తగిన విధంగా ఎదగలేక నిరాశతో మాట్లాడుతుంటారు. ప్రతి వ్యక్తికి ఉన్న స్థిత నుంచి మరింత ఎదిగే అవకాశం ఉంటుంది. వారిలోని శక్తి సామర్థ్యాలు, నైపుణ్యాలు, కృషి, పట్టుదల అందుకు తోడ్పడుతాయి. ఇది గమనించిన కొంత మంది అరుదైన విజయాలు సాధించి, విశిష్ట వ్యక్తులుగా కీర్తింపబడుతారు. అందుకే ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి, వీలైతే అరుదైన స్థితికి ఎదిగేందుకు కృషి చేయాలి.



డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి
టీడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



గత నాలుగునెలలుగా ప్రతి గ్రామంలో నాయకులు, కార్యకర్తల సహకారంతో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం ఘనంగా నిర్వహించాము. ఎక్కడ చూసిన సమస్యలే. అని వర్గాల వారిని ఈ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో మోసం చేసింది. - బోడే ప్రసాద్

# ప్రభుత్వం పేదలను మోసం చేస్తుంది



పట్టాల విషయంలో తుది తీర్పునకు లోబడి ఉండాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రాజధాని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ తీర్పు జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. రాజధాని ప్రాంతంలో రైతులు చేస్తున్న ఉద్యమం శనివారంతో 1250వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. ప్రభుత్వం ఇప్పటికైనా పేదలను మోసం చేయడం మానుకోవాలి అని అన్నారు. రాజధాని భూములపై పట్టాదారులకు థర్డ్ పార్టీ హక్కు ఉండదని సుప్రీం కోర్టు చెప్పిందన్నారు. హైకోర్టులో పెండింగులో ఉన్న రిట్ పిటిషన్ తీర్పునకు లోబడే పట్టాల చెల్లుబాటు ఉంటుందని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం పేద ప్రజల్ని మోసం చేయడం మానుకోవాలని రైతులు హితవు పలికారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చే పట్టాలు వారికి ఎలాంటి హక్కులు కల్పించవు కాబట్టి ఆ పట్టాల వలన ఉపయోగం లేదన్నారు.

# రాజ్య రాణి ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ కల్పించాలి: ఎంపీ లేఖ



శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని నీలమణి దుర్గ అమ్మవారి పండుగలు నెల 21 తారీకు నుండి జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పండుగలకు వచ్చే రద్దీని దృష్టిలో ఉంచుకొని రాజ్యరాణి ఎఎక్స్‌ప్రెస్‌కు రైలుకు పాతపట్నం హాల్ట్ కల్పించాలని ఈస్ట్ కోస్ట్ రైల్వే అధికారులకు ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు లేఖలను శనివారం రాశారు. అనంతరం పాతపట్నంలో రాజ్య రాణి ఎక్స్‌ప్రెస్‌కు తాత్కాలిక స్టాప్పేజీ అందించడం వల్ల భక్తులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులు తగ్గుతాయని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ పండుగ సందర్భంగా భక్తులు మతపరమైన వేడుకలలో పాల్గొనడానికి మరియు దేవుడి ఆశీర్వాదం కోసం చాలా దూరం నుంచి ప్రయాణికులు రానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాతపట్నంలో రాజ్య రాణి ఎక్స్ప్రెస్ కు తాత్కాలిక స్టాప్పేజీ అందించడం వల్ల భక్తులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులు చాలా వరకు తగ్గుతాయని వివరించారు. కాబట్టి డివిజనల్ రైల్వే మేనేజర్ ని ఎంపీ రామ్మోహన్ నాయుడు ఈస్ట్ కోస్ట్ రైల్వే అధికారులని కోరారు.

## ప్రజాభిప్రాయ సేకరణ పత్రాలను జిల్లా కమిటీకి అందజేయనున్న బాబ్జి

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న జగన్ ప్రభుత్వ పాలనకు నిరసన టీడీపీ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో నియోజకవర్గం ఇంచార్జ్ వలవల మల్లిఖార్జున రావు (బాజ్జి) నాయకత్వంలో దిగ్విజయంగా పూర్తయింది. దీనిలో భాగంగా సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ పత్రాలను టీడీపీ పార్టీ కార్యాలయం నుంచి నరసాపురం పార్లమెంట్ అధ్యక్షులు, తోట సీతారామలక్ష్మి వారి కార్యాలయానికి పంపించారు. ఆ పత్రాలను తీసుకువెళ్లిన సదరు వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిమి రవి కుమార్, పట్నాల రాంపండు, కిలపర్తి వెంకట్రావు, పాతూరు



రాంప్రసాద్ చౌదరి, పద్మనాభుని మురళి, పీతల సత్యనారాయణ, ఎరుబండి సతీష్, ముప్పిడి రమేష్, పసలపూడి రాంబాబు, పుట్టా రమేష్, రాజు , సత్యనారాయణ రాజు, మారలపూడి మహేష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మీడియా ప్రతినిధులపై దాడిని ఖండిస్తున్నాం: మాజీ ఎమ్మెల్యే

నిన్నటి రోజు మీడియా ప్రతినిధులపై అవినాష్ రెడ్డి అనుచరుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. శనివారం కళ్యాణదుర్గం పట్టణం ఉన్నం క్యాంపు కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నం హనుమంతరాయ చౌదరి మాట్లాడుతూ " నిన్నటి రోజు మీడియా మిత్రులపై అవినాష్ రెడ్డి అనుచరులు దాడిని ఖండిస్తున్నామని, రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి జగన్మోహన్ రెడ్డి హయాం వరకు ప్రతిదీ సాక్షి పేపర్, సాక్షి టీవీ తప్ప మిగిలినవి అన్ని ఎల్లో మీడియా ఎల్లో మీడియా పేపర్ లు అని రకరకాలుగా దూషిస్తూ వచ్చిన సందర్భం అందరికీ తెలిసిందే. మీ చిన్నాన్న చావును ఇతరుల మీద, చంద్రబాబు నాయుడి మీద ప్రతిరోజు మీ ఛానల్ లో ప్రచారం చేస్తున్నారు. యువ నాయకుడు డాక్టర్ ఉన్నం మారుతిచౌదరి మాట్లాడుతూ మీడియా ప్రతినిధులపై అవినాష్ రెడ్డి అనుచరులు కర్కశంగా దాడి చేసి వారి కెమెరాలు లాక్కొని పగలగొట్టేస్తాయికి దిగజారారు అంటే మళ్లీ మీరే మాట్లాడుతారు ఎల్లో మీడియా అని, మీకు వ్యతిరేకంగా వార్తలు రాస్తే ఎల్లో మీడియానా? సజ్జల చెబుతున్నాడు. ఈరోజు కాకుంటే రేపైనా లొంగిపోతాడు అని అంటే ఈలోపు మీరు మేనేజ్ చేసుకోవడానికి టైం కావాలనా సజ్జలా? మీరు ఈ టైంలో సిబిఐ అధికారులను మేనేజ్ చేయవచ్చనా లేక ఇంకా ఏమైనా సాక్ష్యాలు ఉంటే చెరిపేయవచ్చనా ఏ ఉద్దేశ్యంతో విచారణకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నావు. గత రెండు నెలలుగా అవినాష్ రెడ్డి విచారణకు హాజరు కాలేదని రోజు చెబుతున్న మీకు కన్పించడం లేదా చట్టం అంటే గౌరవం లేదా సజ్జల రామకృష్ణారెడ్డి సమాధానం నువ్వే చెప్పాలి" అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆర్జీ శివశంకర్, మాజీ సర్పంచ్ కొత్తపల్లి గోవిందరెడ్డి, గడ్డం రామాంజనేయులు, రంగప్ప, పాలబండ్ల రామన్న, శీనప్ప, యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరిస్తాం: నసీర్




గుంటూరు తూర్పు నియోజకవర్గం కార్యాలయం లో గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ మరియు టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గుంటూరు తూర్పు నియోజకవర్గం లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం లో భాగంగా 20వేల సర్వే పత్రల ద్వారా ప్రజాభిప్రాయం సేకరించామన్నారు. ఈ సర్వే లో నియోజకవర్గం ప్రజలు ప్రభుత్వం వ్యతిరేకంగా తన అభిప్రాయం వ్యక్తంచేశారు. రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయ్యాయి. నిత్యవసర ధరలు పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు తెలిపారు. ఈ సమావేశంలో గుంటూరు తూర్పు టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిత్రకళా పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం




విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని క్రియేటివ్ హార్ట్స్ అకాడమి ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో చిత్రకళా పోటీలు నిర్వహించనున్నారని కాత్రేనికోనకు చెందిన ఆకొండి అంజి తెలిపారు.
కాత్రేనికోనలో శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ముఖచిత్రంతో గీసిన చిత్రాలు జూన్ 20లోపు పోస్టల్ ద్వారా తమకు పంపించాలన్నారు. మొదటి బహుబతి 15వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. పాల్గొన్న వారందరికి ప్రశంసా పత్రం ఇవ్వనున్నారు. జూన్ 10లోపు పేరు నమోదు చేసుకోవాలన్నారు.

## కందుల కోలుకోవాలని చెన్నకేశవ స్వామికి పూజలు



ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున ఆధ్వర్యంలో ఇటీవల గాయపడిన మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి త్వరగా కోలుకోవాలని 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్కలగడ్డ మల్లికార్జున మాట్లాడుతూ దురదృష్టవశాత్తు కారు రోడ్డు ప్రమాదంలో కందుల గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారన్నారు

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఎన్నికల్లో ఓటమి భయం వల్లే బీజేపీ దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తుందని తెలుసు. కర్ణాటక ఓటమి తరువాత బీహార్‌లో కూడా అదే పరిస్థితి ఎదురవుతుంది. అందుకే మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారు. కానీ నేను అవన్ని పట్టించుకోను. నేను ఏ తప్పు చేయలేదు. - తేజస్వి యాదవ్



# కొలువు తీరిన కర్ణాటక కొత్త ప్రభుత్వం

సిద్ధరామయ్య ముఖ్యమంత్రి, శివకుమార్ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకారం

ఖర్గే, రాహుల్, ప్రియాంకతో పాటు కాంగ్రెస్ సీఎంలు హాజరు

ఖర్గే కుమారుడికి బెర్త్ సీటు

మమత మినహా విపక్ష నేతలు హాజరు



కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎంగా డీకే శివకుమార్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బెంగళూరులోని కన్నడ కంఠీరవ స్టేడియంలో జరిగిన మంత్రివర్గ ప్రమాణ సీకారోత్సవానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా హాజరయ్యారు. అయితే ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు , యుపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ గైర్హాజరయ్యారు. శనివారం బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్యతో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అభినందనలు తెలిపారు. కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ క్లీన్ స్వీప్ చేసిన సరిగ్గా వారం తర్వాత సిద్ధరామయ్య రెండోసారి ముఖ్యమంత్రిగా. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డి కె శివకుమార్‌తో పాటు ఉప ముఖ్యమంత్రిగా. ఎనిమిది మంది శాసనసభ్యులు మంత్రులుగా శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. 2013లో సిద్ధరామయ్య తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు ప్రమాణ స్వీకారం చేసిన ఇక్కడి శ్రీ కంఠీరవ స్టేడియంలోనే గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన శాసనసభ్యులు: జి పరమేశ్వర, కె హెచ్ మునియప్ప, కె జె జార్జ్, ఎం బి పాటిల్, సతీష్ జార్కిహోళి, ప్రియాంక్ ఖర్గే (ఏఐసిసి అధ్యక్షుడు ఎం మల్లికార్జున్ ఖర్గే కుమారుడు), రామలింగారెడ్డి, బి జమీర్ అహ్మద్ ఖాన్ ఉన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాట్ (రాజస్థాన్), భూపేష్ బాఘేల్ (ఛత్తీస్‌గఢ్), సుఖ్విందర్ సింగ్ సుక్కు (హిమాచల్ ప్రదేశ్), పలువురు పార్టీ అగ్రనేతలు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారోత్సవానికి కాంగ్రెస్ చీఫ్ ఖర్గే అనేక భావసారూప్యత గల పార్టీల నేతలను ఆహ్వానించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో అధికార బీజేపీని ఢీకొట్టేందుకు ఐక్య ప్రయత్నాల మధ్య ప్రతిపక్ష పార్టీలకు ఈ కార్యక్రమం బల నిరూపణగా కనిపించింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా, పీడీపీ చీఫ్ మహబూబా ముఫ్తీ, నటుడు, రాజకీయవేత్త కమల్ హాసన్, సీపీఐ(ఎం. ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా తదితరులు పాల్గొన్నారు. గురువారం జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సిఎల్‌పి) సమావేశంలో సిద్ధరామయ్యను దాని నాయకుడిగా, ముఖ్యమంత్రిగా అధికారికంగా ఎన్నుకున్నారు. ఆ తర్వాత ఆయన గవర్నర్‌ను కలిశారు. ఆయన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఆహ్వానించారు. 75 ఏళ్ల సిద్ధరామయ్య 2013 నుండి తన ఐదేళ్ల పదవీకాలం తర్వాత రెండోసారి ముఖ్యమంత్రి కాగా, గతంలో సిద్ధరామయ్య హయాంలో మంత్రిగా పనిచేసిన 61 ఏళ్ల శివకుమార్ వచ్చే ఏడాది పార్లమెంట్ ఎన్నికల వరకు పార్టీ కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా కొనసాగనున్నారు.

## ఢిల్లీ పాలనపై సుప్రీంలో రివ్యూ పిటిషన్

ఢిల్లీపై అధికారాల విషయంలో సుప్రీంలో కేంద్రం రివ్యూ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఢిల్లీలో శాసన, కార్యనిర్వాహక అధికారం ప్రజా ప్రభుత్వానిదేనంటూ మే 11న సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. రాజ్యాంగ ధర్మాసనం తీర్పును సమీక్షించాలని కోరుతూ సుప్రీంకోర్టును కేంద్రం ఆశ్రయించింది. రాజ్యాంగ ధర్మాసనం తీర్పుకు భిన్నంగా ఎల్జీకి అధికారాలు కట్టబెడుతూ కేంద్రం ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. రాజ్యాంగ ధర్మాసనం తీర్పుకు భిన్నంగా లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) వినయ్ కుమార్ సక్సేనాకు అధికారాలు కట్టబెడుతూ కేంద్రం ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. కొత్త ఆర్డినెన్స్ ద్వారా సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం తీర్పును కేంద్రం నీరు గార్చిందని ఆప్ తప్పుపట్టింది. ఆర్డినెన్స్ ద్వారా అధికారుల బదిలీ, పోస్టింగ్‌లకు సిఫార్సు చేసే అధికారాన్ని నేషనల్ క్యాపిటల్ సివిల్ సర్వీస్ అథారిటీకి కేంద్రం కట్టబెట్టింది. పేరుకు సీఎం అథారిటీకి అధ్యక్షుడే అయినా కేంద్ర హోంశాఖ కార్యదర్శి, ఢిల్లీ హోంశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిలను కేంద్రం సభ్యులుగా చేసింది.

## ఏజెన్సీలే పరిపాలిస్తుంటే రాష్ట్రాలేం చేస్తాయి?: మమత



రాష్ట్రాలను కేంద్ర ఏజెన్సీలతో నడపాలని కేంద్రం చూస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాల పనికి సవాళ్లు ఎదురవుతున్నాయని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. 2011లో తొలిసారిగా రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఓడించి అధికారంలోకి వచ్చిన ఆమె పార్టీ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి సోషల్ మీడియా సైట్‌లో ప్రత్యక్షమయ్యారు. తన మేనల్లుడిని సిబిఐ విచారణకు పిలిచిన రోజున మమతా బెనర్జీ పైవిధంగా స్పందించారు. కేంద్రంలో నిరంకుశ ప్రభుత్వ ఏజెన్సీ-రాజ్ తమ పనిని సవాలుగా చేస్తోందని, అయితే దేశవ్యాప్తంగా మిలియన్ల మంది (అంతా) తమతోనే ఉన్నారని బెనర్జీ ట్విట్టర్‌లో తెలిపారు.
ఆమె ట్వీట్ చేయడానికి గంట ముందు టీఎంసీ నాయకుడు, ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ స్కూల్ ఉద్యోగాల కుంభకోణంపై ఏజెన్సీ విచారణలో భాగంగా నిజాం ప్యాలెస్‌లోని కోల్‌కతా కార్యాలయంలో సిబిఐ ముందు హాజరయ్యారు. అప్పటి నుంచి అతను అక్కడే బందీగా ఉన్నాడు. అంతకుముందు రోజు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పాఠశాల ఉద్యోగాల కుంభకోణంపై దర్యాప్తుకు సంబంధించి టీఎంసి ఉన్నతాధికారులకు సన్నిహితుడిగా భావించే సుజయ్ కృష్ణ భద్ర నివాసంలో కూడా దాడులు నిర్వహించినట్లు కేంద్ర ఏజెన్సీ అధికారి ఒకరు తెలిపారు.

## వడగాల్పులపై వాతావరణ శాఖ హెచ్చరిక



ఐఎండీ (దేశ వాతావరణ శాఖ) ప్రకారం శనివారం నుంచి గరిష్ట ఉష్ణోగ్రతలు 2-4 డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశం ఉన్నందున, మధ్య భారతదేశంలో మళ్లీ వేడిగాలులు వీస్తాయి. హీట్‌వేవ్ ప్రధానంగా దక్షిణ ఉత్తర ప్రదేశ్, పశ్చిమ రాజస్తాన్, ఉత్తర మధ్యప్రదేశ్‌లోని ప్రాంతాలను మే 23 వరకు ప్రభావితం చేస్తుంది. వాయువ్య భారతదేశంలో రాబోయే నాలుగు రోజులలో ఉష్ణోగ్రత పెరుగుతుంది.

## జగదీష్ టైట్లర్‌పై సీబీఐ చార్జిషీట్

1984 సిక్కు వ్యతిరేక అల్లర్లకు సంబంధించిన పుల్ బంగాష్ కేసులో కాంగ్రెస్ నాయకుడు జగదీష్ టైట్లర్‌పై సీబీఐ శనివారం చార్జిషీట్ దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. 1984 నవంబర్ 1న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ హత్యకు గురైన ఒకరోజు తర్వాత ఇక్కడ పుల్ బంగాష్ ప్రాంతంలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. గురుద్వారాను తగులబెట్టారు. 1984 నవంబర్ 1న పుల్ బంగాష్ గురుద్వారా ఆజాద్ మార్కెట్‌లో గుమిగూడిన గుంపును టైట్లర్ ప్రేరేపించి, రెచ్చగొట్టి గురుద్వారాను తగలబెట్టి, ముగ్గురు సిక్కులను హతమార్చాడని అభియోగం. ఠాకూర్ సింగ్, బాదల్ సింగ్ మరియు గురు చరణ్ సింగ్ అనే ముగ్గురు వ్యక్తులు ఈ దాడిలో మరణించారు.

## రెండువేల నోటు ఉపసంహరణ ప్రభావం ఉండదు: పనగారియా

రూ.2,000 కరెన్సీ నోట్లను ఉపసంహరించుకుంటూ ఆర్‌బిఐ తీసుకున్న నిర్ణయం ఆర్థిక వ్యవస్థపై పెద్దగా ప్రభావం చూపబోదని నీతి ఆయోగ్ మాజీ వైస్ చైర్మన్ అరవింద్ పనగారియా అభిప్రాయపడ్డారు. తిరిగి వచ్చిన నోట్లను తక్కువ విలువ కలిగిన కరెన్సీ లేదా డిపాజిట్లతో భర్తీ చేస్తామని, డబ్బు సరఫరా ప్రభావితం కాకుండా ఉంటుందని పనగారియా పేర్కొన్నారు. అక్రమ లావాదేవీలను అరికట్టడమే లక్ష్యంగా ఈ చర్య తీసుకున్నట్లు ఆయన సూచించారు.

## వీర సావర్కర్ జయంతిన కొత్తపార్లమెంట్ ప్రారంభం వద్దు

మే28న కొత్త పార్లమెంటును ప్రారంభించడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. వీర్ సావర్కర్ జయంతి రోజున కొత్త పార్లమెంటు ప్రారంభించడమేంటని మండిపడుతోంది. ప్రధాని మోదీ నయ వంచన, కనీస చిత్తశుద్ధికి ఇది నిదర్శనమంటూ కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ట్వీట్ చేశారు. హిరోషిమాలో గాంధీ ప్రతిమను ఆవిష్కరించి, 8 రోజుల తర్వాత గాంధీని తన జీవితమంతా తీవ్రంగా వ్యతిరేకించిన వ్యక్తి జన్మదినోత్సవం సందర్భంగా కొత్త పార్లమెంటు భవనాన్ని ప్రారంభించడం ఏమిటని జైరాం రమేశ్ ప్రశ్నించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఇక్కడ ఏమీ లేదని వారికి అర్థమై ఉంటుందని భావిస్తున్నా. వారికి ఇక్కడ తాగడానికి నీరు, బిస్కెట్లు మాత్రమే లభించాయి. మీ ముందే వారికి ఇంటి తలుపులు తెరిచి ఉంచాం. ఇక్కడ ఏం దొరికిందో మీరిప్పుడు వారిని అడిగి తెలుసుకోండి - ఇమ్రాన్ ఖాన్, మాజీ ప్రధాని



# రష్యా చమురు శుద్ధిచేసి అమ్మితే చర్యలు

### భారత్‌కు ఈయూ అగ్ర దౌత్యవేత్త బోరెల్ స్పష్టీకరణ

రష్యా చమురును భారత్ తిరిగి విక్రయించడాన్ని యూరోపియన్ యూనియన్ అగ్ర దౌత్యవేత్త తప్పుపట్టారు. రష్యా చమురును శుద్ధి చేసిన ఇంధనంగా యూరప్‌లోకి తిరిగి విక్రయించడాన్ని అరికట్టడానికి ఈయూ చర్యలు తీసుకోవాలని యూరోపియన్ యూనియన్ విదేశాంగ విధాన చీఫ్ జోసెప్ బోరెల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల ఫైనాన్షియల్ టైమ్స్‌లో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. రష్యా చమురును శుద్ధిచేసిన ఇంధనాన్ని యూరప్‌లో భారత్ తిరిగి విక్రయించడంపై యుఈ కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇటీవలి ఫైనాన్షియల్ టైమ్స్ కథనంలో భారతదేశానికి ఎగుమతవుతున్న రష్యన్ చమురు పరిమాణాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందని బోరెల్ రాశారు. శుద్ధిచేసిన



ఇంధనం భారత్ నుంచి ఐరోపాలోకి డీజిల్ లేదా గ్యాసోలిన్ రూపంలో సరఫరా అవుతుంటే అది ఖచ్చితంగా ఆంక్షలను అధిగమించినట్లే కాగలదని, అందువల్ల సభ్య దేశాలు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన అన్నారు. 'రష్యా చమురును భారత్ కొనుగోలు చేయడంలో తప్పులేదుగానీ, ఆ చమురును శుద్ధి చేసి తమకు సరఫరా చేస్తుంటే మాత్రం తాము చర్యలు తీసుకోక తప్పదని ఆయన ఆ వ్యాసంలో ప్రకటించారు. 'వారు అమ్మితే, అది ఎవరో కొంటున్నందున, అలా ఎవరు కొనుగోలు చేస్తున్నారో మనం చూడాలని బోరెల్ పేర్కొన్నారు. 2022-23 భారత ఆర్థిక సంవత్సరంలో రవాణా ఖర్చుల కారణంగా గతంలో రష్యా చమురును అరుదుగా కొనుగోలు చేసే దేశానికి చెందిన రిఫైనర్లు, రోజుకు 970,000 నుంచి 981,000 బ్యారెళ్ల వరకు (బీపీడీ) గణనీయమైన మొత్తంలో దిగుమతి చేసుకోవడం ప్రారంభించారు. ఇది మొత్తం భారత్ ఇంధన దిగుమతులలో 20% పైగా ఉంది. ఫైనాన్షియల్ టైమ్స్‌కు బోరెల్ చేసిన ప్రకటనల ప్రకారం, రష్యన్ చమురు ప్రవాహాన్ని అరికట్టడానికి ఉద్దేశించిన ఏవైనా చర్యలు జాతీయ అధికారులు అమలు చేయవలసి ఉంటుంది. రష్యన్ క్రూడ్ నుంచి తీసుకోబడినదిగా భావించే భారతీయ శుద్ధి చేసిన ఇంధనాల కొనుగోలుదారులను ఈయూ లక్ష్యంగా చేసుకునే అవకాశాన్ని బోరెల్ ప్రతిపాదించారు. భారతదేశ వాణిజ్య పద్ధతుల్లో నేరుగా జోక్యం చేసుకోవడం కంటే కొనుగోలుదారులపై చర్యల ద్వారా సమస్యను పరిష్కరించడంపై ఈయూ దృష్టి పెట్టవచ్చని ఇది సూచిస్తుంది.

# యుద్ధ దాహార్తిపై కొత్త ఆంక్షలు

### జి-7 దేశాల నిర్ణయం



రష్యా యుద్ధ దాహార్తిని నియంత్రించేందుకు జి-7 దేశాలు కొత్త ఆంక్షలు విధించేందుకు నిర్ణయించాయి. ఆర్థిక వ్యవస్థలకు రష్యా అవసరాన్ని పరిమితం చేయడానికి తాము మరింత ముందుకు వెళ్తామని జి-7 దేశాల కూటమి తెలిపింది. జపాన్‌లోని హిరోషిమాలో ఈ కూటమి సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్‌పై పూర్తి స్థాయి దండయాత్ర చేసిన 15 నెలల తర్వాత మాస్కోను నియంత్రించడానికి యుఎస్, బ్రిటన్, యూరోపియన్ యూనియన్ తాజా ప్రయత్నాలను ప్రకటించాయి. హిరోషిమా జి-7 శిఖరాగ్ర సమావేశం రష్యాకు వ్యతిరేకంగా బలమైన సందేశాన్ని పంపడానికి ప్రయత్నిస్తుందని జపాన్ రాయబారి చెప్పారు. రష్యా దూకుడుకు కీలకమైన అన్ని వస్తువుల ఎగుమతులు అధికార పరిధిలో పరిమితం చేయబడేలా తమ చర్యలను విస్తృతం చేస్తామని జి-7 నేతలు ప్రకటించారు. బ్రిటన్, యునైటెడ్ స్టేట్స్, జపాన్, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, యూరోపియన్ యూనియన్‌లకు ఆ కూటమిలో సభ్యత్వం ఉంది. తమ ప్రస్తుత ఆంక్షల పాలనను అధిగమించకుండా నిరోధించడానికి ప్రయత్నాలను ముమ్మరం చేస్తామని సమూహం తెలిపింది. జి-7 మంత్రులు 2035 నాటికి కార్బన్ రహిత విద్యుత్‌కు మారాలనే లక్ష్యానికి కట్టుబడి ఉన్నారు. రష్యా, మరికొన్ని దేశాలకు చెందిన 70 సంస్థలను తాము బ్లాక్‌లిస్టులో ఉంచామని అమెరికాకు చెందిన ప్రతినిధి ఒకరు తెలిపారు. అదే సమయంలో రాగి, అల్యూమినియం,నికెల్‌తో పాటు రత్నాల దిగుమతిపై నిషేధాన్ని రష్యాకు చెందిన 4.5 బిలియన్ డాలర్ల వార్షిక వజ్రాల వ్యాపారంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. హిరోషిమా స్మారక కేంద్రాన్ని జి-7 నేతలు సందర్శించారు.

## మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మోదీ



రెండు దేశాల మధ్య స్నేహ, సుహృద్భావాలకు చిహ్నంగా జపాన్‌లోని హిరోషిమాలో మహాత్మా గాంధీ ప్రతిమను శనివారం ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.శుక్రవారం ఇక్కడ ప్రారంభమైన జి-7 శిఖరాగ్ర సమావేశానికి ప్రధానమంత్రి హాజరయ్యారు. 42 అంగుళాల పొడవైన కాంస్య ప్రతిమను పద్మభూషణ్ అవార్డు గ్రహీత రామ్ వంజీ సుతార్ చెక్కారు. మోటోయాసు నదికి ఆనుకుని ఉన్న ప్రదేశంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. శాంతి, అహింసకు సంఘీభావ చిహ్నంగా ఈ ప్రదేశం ఎంపిక చేశారు. హిరోషిమాలో విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రధాని మోదీ విలేకరులతో మాట్లాడుతూ 'హిరోషిమా' అనే పదం వింటేనే నేటికీ ప్రపంచం భయపడుతోందని అన్నారు. 1945 ఆగస్టు 6న అమెరికా హిరోషిమాపై ప్రపంచంలోని మొట్టమొదటి అణు దాడిని నిర్వహించింది. ఫలితంగా లక్షా 40 వేల మంది మరణించగా నగరమంతా స్మశానంలా మారిపోయింది.

## ఇమ్రాన్‌కు హిందూ నేత బైబై

మాజీ ప్రధాని ఇమ్రాన్ పార్టీ అయిన పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ నుంచి ప్రముఖ హిందూ నాయకుడు జై ప్రకాష్ శుక్రవారం వైదొలగారు. దేశంలోని సైనిక స్థావరాలు, ప్రభుత్వ భవనాలపై మే 9 దాడి తరువాత పార్టీ నుంచి నిష్క్రమించిన తాజా రాజకీయ నాయకుడు. మే 9న ఖాన్ అరెస్టు తర్వాత దేశవ్యాప్తంగా అనేక నగరాల్లో హింసాత్మక నిరసనలు చెలరేగాయి. ఈ సందర్భంగా అనేక ప్రభుత్వ ఆస్తులు దెబ్బతిన్నాయి. ఖాన్ మద్దతుదారులు రావల్పిండిలోని పాకిస్తాన్ ఆర్మీ జనరల్ హెడ్‌క్వార్టర్స్‌పై దాడి చేశారు. లాహోర్‌లోని కార్ప్స్ కమాండర్ హౌస్‌ను తగులబెట్టారు. 2018 సార్వత్రిక ఎన్నికలలో మైనారిటీలకు రిజర్వయిన స్థానం నుంచి ప్రకాష్ జాతీయ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. శుక్రవారం మీడియాను ఉద్దేశించి పిటిఐ మైనారిటీ విభాగం అధ్యక్షుడు మే 9 న నిరసనలను తీవ్రంగా ఖండించారు. 'పాకిస్తాన్‌కు సైన్యం కాపలాగా ఉంది. మేము పాకిస్తాన్ కారణంగా ఉన్నా'మని ఆయన అన్నారు.

## ఇరాన్‌లో ముగ్గురికి ఉరి అమలు



గతేడాది ప్రభుత్వ వ్యతిరేక నిరసనల సందర్భంగా హింసకు పాల్పడ్డారనే ఆరోపణలపై ముగ్గురిని ఇరాన్ ఉరితీసింది. కఠినమైన డ్రస్ కోడ్‌ను ఉల్లంఘించినందుకు ఆ దేశ నైతిక పోలీసులు నిర్బంధించిన మహసా అమీనా మరణం తరువాత దేశవ్యాప్తంగా నిరసనలు పెల్లుబికాయి. హక్కుల సంఘాల అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నప్పటికీ శుక్రవారం ముగ్గురిని ప్రభుత్వం ఉరితీసింది.మజిద్ కజెమీ, సలేహ్ మిర్హాషెమి, సయీద్ యాగౌబీలను ఉరితీసినట్లు న్యాయవ్యవస్థ వెబ్‌సైట్ ప్రకటించింది. దేశవ్యాప్త నిరసనల సందర్భంగా నవంబర్‌లో ఇస్ఫాహాన్‌లో ఒక పోలీసు అధికారితో పాటు పారామిలిటరీ బసిజ్ గ్రూపులోని ఇద్దరు సభ్యులను వారు చంపినట్లు అధికారులు తెలిపారు. ముగ్గురిని చిత్రహింసలకు గురిచేసి బలవంతంగా టెలివిజన్‌లో కన్ఫెషన్స్‌కు నెట్టారని, సరైన ప్రక్రియను తిరస్కరించారని హక్కుల సంఘాలు చెబుతున్నాయి.

## ఎఫ్-16 జెట్ శిక్షణ నిర్ణయంపై కైవ్ కృతజ్ఞతలు

ఉక్రెయిన్‌కు ఎఫ్-16 జెట్ శిక్షణ ఇవ్వాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీసుకున్న నిర్ణయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్వాగతించారు. యుఎస్-నిర్మిత ఎఫ్-16 ఫైటర్ జెట్లను ఎగరడానికి ఉక్రెయిన్ పైలట్లకు శిక్షణ ఇవ్వడం 'ఆకాశంలో మన సైన్యాన్ని గొప్పగా పెంచుతుంది' అని అధ్యక్షుడు జెలెన్స్కీ అన్నారు. అమెరికా నిర్మిత ఎఫ్-16 ఫైటర్ జెట్ రొమేనియాలోని కాంపియా టర్జీలోని ఎయిర్ బేస్ నుంచి బయలుదేరింది. స్లోవాక్ ప్రభుత్వం బుధవారం యుఎస్ నుంచి ఎఫ్-16 మిలిటరీ జెట్లు 14 కొనుగోలును రక్షణ మంత్రిత్వ శాఖ ప్రణాళికను ఆమోదించింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## పర్యాటకం.. సంస్కృతి

టూర్లకు వెళ్లేవారు స్మార్ట్‌గా ప్యాక్ చేస్తే, ప్రయాణం హాయిగా ఉంటుంది. లగేజ్ ప్యాకింగ్ గందరగోళంగా ఉంటే ప్రయాణం క్లిష్టంగా అవుతుంది. బడ్జెట్ కూడా ప్లాన్ చేసుకుంటే ఇబ్బంది లేకుండా చూసుకోవచ్చు.



# గండికోట ఘనచరిత్ర



ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రాంతాలు అనగానే చాలామందికి అరకు, పాపికొండలు, లేపాక్షి.. వంటి ప్రదేశాలే గుర్తొస్తాయి. కానీ గండికోట పేరు ఎప్పుడైనా విన్నారా? మీరు మనసులో అనుకుంటున్నది నిజమే.. ఈ పేరు మీద ఒక సినిమా కూడా ఉంది. అదే గండికోట రహస్యం. గండికోట పేరు మీద ఒక అందమైన పర్యాటక ప్రదేశం కూడా ఉంది. దీనినే ది ఇండియన్ గ్రాండ్ కాన్యన్ అని కూడా అంటారు. కడప జిల్లా జమ్మలమడుగు తాలూకాలో పెన్నా నది ఒడ్డున గల ఒక చిన్న గ్రామం గండికోట. రాయలసీమ జిల్లాలలో ప్రసిద్ధిగాంచిన పర్యాటక ప్రదేశం గండికోట. ఈ ప్రాంతంలో ఉన్న ఎర్రమల కొండలనే గండికోట కొండలని అంటారు. పర్వత పాదంలో ప్రవహించే పెన్నా నదికి, ఎర్రమల పర్వత శ్రేణికి మధ్య పడిన గండి కారణంగా ఈ కోటకు గండికోట అనే పేరు వచ్చిందట. ఇక్కడి లోయ చాలా అందంగా వుంటుంది. దట్టమైన అడవుల మధ్య శత్రువుల దాడిని ఎదుర్కొనడానికి ఈ కోట అనుకూలంగా ఉండేదట. చుట్టూ లోతైన లోయలతో, ఎర్రటి గ్రానైట్ శిలలతో ప్రవహించే పెన్నా నది పచ్చని పరవళ్ళు చూడటానికి ఎంతో సుందరంగా వుంటుంది. చుట్టూ ఎత్తైన గోడలు, ఎర్రటి గ్రానైట్ శిలలతో ఏర్పడ్డ దుర్భేద్యమైన కొండలు, దట్టమైన అడవులు, లోతైన లోయలు, కోటలు, అందులో అంతఃపురాలు, దేవాలయాలు, మసీదులు, పూల తోటలు.. ఇవన్నీ గండికోట యొక్క వర్ణనలో భాగమే.

గండికోట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు తాలూకాలో పెన్నా నది ఒడ్డున గల ఒక చిన్న గ్రామం. ఇక్కడి ఎర్రమల పర్వత శ్రేణినే 'గండి కొండలు' అని కూడా అంటారు. దక్షిణ భారతదేశంలోనే ఎంతో ప్రఖ్యాతిగాంచినది గండికోట. గండికోటను పశ్చిమ కళ్యాణీ చాళుక్య రాజు నిర్మించాడని చెప్పబడుతున్నది. కానీ తగిన ఆధారం లేదు. గండికోట ఒకప్పుడు విజయనగర సామ్రాజ్య కాలములో ఉదయగిరిలోని ఒక సీమకు రాజధానిగా ఉండేది. 17వ శతాబ్దంలో విజయనగర సామ్రాజ్యము విచ్ఛిన్నమైనప్పుడు అబ్దుల్లా కుతుబ్ షా సేనాని మీర్ జుమ్లా కుమారుడు తిమ్మానాయునికి, మంత్రి పొదిలి లింగన్న ద్వారా విషప్రయోగము చేయించి ఈ కోటను స్వాధీనపరచుకొన్నాడు. గండికోట జమ్మలమడుగు నుంచి పశ్చిమ దిశలో దాదాపు ఆరు మైళ్ళ దూరంలో ఒక పర్వత శ్రేణిపై వుంది. పెన్నా నదీ ప్రవాహం కొండల మధ్య లోతైన గండిని ఏర్పరచడం వల్ల దీనికి గండికోట అని పేరు వచ్చిందని చెబుతారు.

### గండికోట ఎలా చేరుకోవాలి

రైలు మార్గం : గండికోటకు 15 కిలోమీటర్ల దూరంలో జమ్మల మడుగు రైల్వే స్టేషన్ కలదు.

రోడ్డు మార్గం : హైదరాబాద్ నుండి సొంత వాహనం మీద వచ్చేవారు ఎన్ హెచ్ 7 మీదుగా కర్నూల్ చేరుకొని, అక్కడి నుండి బనగానపల్లె, కోవెలకుంట్ల, జమ్మలమడుగు, గండికోట చేరుకోవచ్చు.

టూరిజం



## తులిప్ గార్డెన్ అందాలు అదరహో..

ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా శ్రీనగర్‌లోని తులిప్ గార్డెన్ రంగురంగుల విరులు పర్యాటకులకు కనువిందు చేయనున్నాయి. ఏటా పుష్పాలు వికసించే సీజన్‌లో పర్యాటకుల సందర్శనార్థం ఈ గార్డెన్‌ను తెరుస్తుంటారు. ఈ పూదోటలో ఐదు రంగుల్లో తులిప్ పుష్పాలు దర్శనమిస్తాయి. తులిప్ పూలతోపాటే చాలా రకాల ఇతర పుష్పాలు కూడా తులిప్ గార్డెన్‌కు వచ్చే పర్యాటకులను ఆకర్షిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా చాలా నగరాల్లో తులిప్ పూల గార్డెన్‌లు ఉన్నాయి. అయితే శ్రీనగర్‌లోని తులిప్ గార్డెన్ మాత్రం ఆసియా ఖండంలోనే అతిపెద్దది. ఈ గార్డెన్ విస్తీర్ణం ఒకటీ కాదు, రెండు కాదు ఏకంగా 30 హెక్టార్‌లు ఉంది. ప్రతి ఏటా వసంత రుతువులో పుష్పాలు వికసిస్తుంటే ఈ గార్డెన్‌ను తెరుస్తారు. అదేవిధంగా ప్రతి ఏడాది తులిప్ ఫెస్టివల్ పేరుతో ఉత్సవాలను కూడా నిర్వహిస్తారు. ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు తులిప్ ఫెస్టివల్ జరగనుంది. అంటే ఈ 20 రోజులపాటు రంగురంగుల తులిప్ పుష్పాలు, రకరకాల ఇతర పుష్పాలు పర్యాటకులకు కనువిందు చేయనున్నాయి.



## పేదల ఊటీ.. యేర్కాడ్

తమిళనాడు రాష్ట్రంలో సేలం పట్టణానికి దగ్గర్లోగల "యేర్కాడ్" దేశంలోని హిల్‌స్టేషన్లలో ఒకటిగా పేరుగాంచింది. చెన్నై నగరానికి 370 కిలోమీటర్ల దూరంలో ఉన్న యేర్కాడ్‌ను "పేదల ఊటీ" అని ముద్దుగా పిలుస్తుంటారు. సెర్వరాయన్ పర్వత శ్రేణుల్లో సముద్ర మట్టానికి 1,500 మీటర్ల (4,920 అడుగులు) ఎత్తులో ఉండే యేర్కాడ్‌లో.. వేసవికాలంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 30 డిగ్రీల సెల్సియస్‌గా, కనిష్ఠ ఉష్ణోగ్రత 16 డిగ్రీల సెల్సియస్‌గా ఉంటుంది. అందుకే ఎప్పుడూ చల్లగా ఉండే, ఈ హిల్‌స్టేషన్‌ను ఏడాది పొడవునా పర్యాటకులు సందర్శిస్తుంటారు. తమిళ భాషలో "ఏరి" అంటే "సరస్సు" అనే అర్థం కాగా, "కాడు" అంటే "అడవి" అని అర్థం. ఏరి కాడు అనే పదాలే క్రమంగా "యేర్కాడ్"గా రూపాంతరం చెందినట్లు స్థానికులు చెబుతుంటారు. యేర్కాడ్ కాఫీ తోటలకు కమలా పండ్లకు ప్రసిద్ధి. యేర్కాడ్‌లో బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా సారథ్యంలో నిర్వహించబడే "ఆర్కిడారియం" పర్యాటకులకు కనువిందు చేస్తుంటుంది.